
2 లో

## ఆంజనేయ స్వామి వారి సేవలో - రాష్ట్ర ప్రభుత్వ విప్

ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శనివారం 19 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:23

# ఒంటరి మహిళా రైతులకు ఆయిల్‌పామ్‌తో ఆర్థిక భరోసా





### - ఉద్యాన శాఖ రాయితీకి అదనంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక సహాయం

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి జిల్లాలోని ఒంటరి మహిళా రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించి, వారికి స్థిరమైన ఆదాయాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఉద్యాన శాఖ ద్వారా అందించే సాధారణ రాయితీకి అదనంగా రైతు వాటాగా అయ్యే ఖర్చును జిల్లా యంత్రాంగం భరించేలా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక సహాయం అందించనున్నారు. మిగతా 2 లో

# కేంద్రం నిధులతో కరీంనగర్ రూపురేఖలు మారాయి

### - ప్రధాని మోదీ ఆశీస్సులు, బండి సంజయ్ చొరవతో భారీగా నిధులు:

### - డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కరీంనగర్ నగర రూపురేఖలు మారాయి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ చొరవతో నగర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు.కరీంనగర్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ సిటీ, అమృత్, యూఐడీఎఫ్, యూసీఎఫ్ పథకాలతో పాటు రైల్వే స్టేషన్ ఆధునీకరణ, ఆర్‌ఓబీలు, సీఆర్‌ఎఫ్ తదితర మార్గాల ద్వారా కేంద్రం నుంచి నిధులు సమకూరుతున్నాయని పేర్కొన్నారు. మిగతా 2 లో



# ఒంటరి మహిళా రైతులకు ఆయిల్‌పామ్‌తో ఆర్థిక భరోసా

మొదటిపేజీ తరువాయి

### ఎకరానికి రూ.16,800 ఉద్యాన శాఖ రాయితీ

ఆయిల్‌పామ్ సాగుకు ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు, అంతర పంటలు, డ్రిప్ పరికరాలపై నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరానికి రూ.16,800 రాయితీ అందించనున్నారు. దీనికి అదనంగా రైతుపై పడే ఖర్చును జిల్లా యంత్రాంగం భరించనుంది.

### 1 నుంచి 5 ఎకరాల వరకు అర్హత

భర్తను కోల్పోయిన లేదా ఇతర కారణాలతో ఒంటరిగా జీవిస్తూ ఆర్థికంగా వెనుకబడిన మహిళా రైతులు ఈ ప్రత్యేక సహాయానికి అర్హులు. 1 ఎకరం నుంచి 5 ఎకరాల వరకు భూమి కలిగిన మహిళా రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

### అంతర పంటలతో తరచూ ఆదాయం

ఆయిల్‌పామ్ మొక్కలు పక్వానికి వచ్చే మొదటి నాలుగు సంవత్సరాల్లో కూరగాయలు తదితర అంతర పంటలను సాగు చేసుకోవడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఆయిల్‌పామ్ దిగుబడికి వచ్చిన అనంతరం నాలుగో సంవత్సరం నుంచి ఎకరానికి సంవత్సరానికి సుమారు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

### అధికారులను సంప్రదించాలి

అర్హత కలిగిన మహిళా రైతులు తమ గ్రామంలోని ఉద్యాన శాఖ విస్తరణ అధికారులు, ఉద్యాన అధికారులు, ఆయిల్‌పామ్ ఫీల్డ్ సిబ్బందిని సంప్రదించవచ్చు. స్వయం సహాయక సంఘాల ద్వారా లేదా ఐడీఓసీలోని జిల్లా ఉద్యాన అధికారి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా యంత్రాంగం తెలిపింది. తమకు ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్‌తో పాటు అంతర పంటల సాగు ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందుతూ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలన్నదే ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. అర్హులైన మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని కలెక్టర్



కోరారు.

# కేంద్రం నిధులతో కరీంనగర్ రూపురేఖలు మారాయి

మొదటిపేజీ తరువాయి




స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలో మొత్తం 46 ప్రాజెక్టులు ఉండగా, సుమారు 40 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మరో ఆరు ప్రాజెక్టులు తుది దశలో ఉన్నాయని సునీల్‌రావు తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద కరీంనగర్ అభివృద్ధికి రూ.934 కోట్ల నిధులు విడుదలయ్యాయని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నగరంలో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అన్నారు.నగర ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అమృత్ పథకం కింద రూ.132 కోట్ల నిధులు తీసుకొచ్చామని తెలిపారు. ఈ నిధులతో కొత్త నీటి ట్యాంకులు, పైప్‌లైన్లు, ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. కరీంనగర్‌ను యూసీఎఫ్ ప్రాజెక్టులో చేర్చి రూ.840 కోట్ల నిధులు తీసుకురావడంలో బండి సంజయ్‌కుమార్ కీలకంగా వ్యవహరించారని సునీల్‌రావు పేర్కొన్నారు.కరీంనగర్-హన్మకొండ జాతీయ రహదారి నిర్మాణ పనులు రెండున్నరేళ్లలోనే పూర్తయ్యాయని ఆయన తెలిపారు. జగిత్యాల-కరీంనగర్ రహదారికి కూడా అనుమతులు లభించాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.కరీంనగర్ అభివృద్ధిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం కంటే కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సునీల్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులను తీసుకురావాలంటే సమర్థమైన నాయకత్వం అవసరమని, ఆ విషయంలో బండి సంజయ్‌కుమార్ కృషి చేస్తున్నారని అన్నారు.కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీకి అవకాశం కల్పించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, రాబోయే రోజుల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసి నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని సునీల్‌రావు హామీ ఇచ్చారు. తెలంగాణలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసే ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారం మరింత అందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు సోమిడి వేణు, పొన్నం లక్ష్మి-మొండయ్య, నాంపల్లి రేణుక-శ్రీనివాస్, కర్రె పద్మ-అనిల్, కో-ఆప్షన్ సభ్యులు సర్దార్ బల్వీర్ సింగ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బండి ప్రశాంత్ దీపక్, బీజేపీ నాయకులు కటకం లోకేష్‌కుమార్, టి.చంద్రమౌళి, పండుగ నాగరాజు, వాసు, సత్యనారాయణరెడ్డి, కుంభం అనిల్‌కుమార్, హమీద్, దాసరి రమేష్, ఐలేని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్





మొదటిపేజీ తరువాయి

**వేములవాడ,సెప్టెంబర్,18:ప్రజాజ్యోతి.**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తన పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు .

# భీమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని, గౌరవనీయులైన తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆలయానికి విచ్చేయగానే ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, వేద పండితులు ఆది శ్రీనివాస్ కి వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేసి, పూలమొక్కను బహూకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆలయ ఉద్యోగ సంఘం ప్రతినిధులు ఆయనను శాలువాతో



ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థాన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చిన మేరకు పాఠశాలకు కుర్చీల అందజేత

**ముస్తాబాద్, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండలం వెంకట్రావు పల్లి లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెంకట్రావుపల్లి ప్రాథమిక పాఠశాలకు 10 కుర్చీలు అందజేశారు. జనవరి 26న జరిగిన కార్యక్రమంలో గ్రామ మొదటి వార్డు సభ్యులు పెంజర్ల రవీందర్ రెడ్డి పాఠశాలకు 10 కుర్చీలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం తాజాగా పాఠశాలకు కుర్చీలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రవీందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అవసరాలను గుర్తించి కుర్చీలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురభి దశరథరావు, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపసర్పంచ్ వినోద్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాచర్ల బాకురుపల్లిఅభివృద్ధి పనుల అధికారుల పరిశీలన

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బాకుర్పల్లెలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వి వో బిల్డింగ్ మరియు గ్రామపంచాయతీ భవనం తో పాటు అగ్రికల్చర్ గోదాం పరిచీలించిన పంచాయితీ రాజ్ అధికారులు ఏ ఈ శ్రీనివాసు సార్ డీ ఈ శ్రీనివాస్ మరియు ఈ ఈ సుదర్శన్ రెడ్డి వారి వెంట సర్పంచ్ జయశ్రీ భాగ్యరాజు ఉప సర్పంచ్ రవీందర్ గుప్తా వార్డ్ సభ్యులు గొట్టుముక్కల అశోక్ జంగాల రాజు మోతె శ్రీనివాస్ రెడ్డి మాచర్ల మహేందర్ అడుపా మహేందర్ ఏనుగుల నరసయ్య గొట్టిముకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి ఆహ్వానించలేదని బీజేపీ నాయకుల అభ్యంతరం

### - డీఎంహెచ్‌వోను నిలదీసిన బీజేపీ నాయకులు....

### - సుమారు రూ.16 లక్షలతో నిర్మాణం

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కిష్టం పల్లి సుమారు రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తమ పార్టీ నాయకులకు సమాచారం, ఆహ్వానం ఇవ్వలేదని బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేతుల మీదుగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ప్రారంభించిన సందర్భంగా ఈ అంశంపై బీజేపీ నాయకులు జిల్లా వైద్యాధికారిని ప్రశ్నించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు చందుపట్ల లక్ష్మారెడ్డి, వార్డు సభ్యుడు కిరణ్ నాయక్ తదితరులు డీఎంహెచ్‌వో ఏంజెలా ఆల్ఫ్రెడ్‌ను కలిసి తమ పార్టీకి ఎందుకు ఆహ్వానం అందలేదని నిలదీశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని పార్టీలకు సమాచారం అందించినట్లయితే, బీజేపీ నాయకులకు మాత్రం ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రజా ఉపయోగకరమైన వైద్య కేంద్రం ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించాల్సి ఉండగా



తమ పార్టీని విస్మరించడం సరికాదని వారు పేర్కొన్నారు. తమ పార్టీని ఉద్దేశపూర్వకంగా అవమానించారని ఆరోపించారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారుల తీరుపై ఫిర్యాదు చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు. భవిష్యత్‌లో ప్రభుత్వ కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలకు సముచిత సమాచారం అందించాలని వారు కోరారు.

## పల్లె దవాఖానకు ఎలక్ట్రిక్ ఆటో ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎంపీటీసీ వినతి

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి:)**

ఎల్లారెడ్డిపేట మండలం కిష్టంపల్లిలో నిర్మించిన పల్లె దవాఖానకు వచ్చే గర్భిణులు, బాలింతలు, ఇతర రోగుల సౌకర్యార్థం ఎలక్ట్రిక్ ఆటోను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్‌ను కోరారు.కిష్టంపల్లిలోని పల్లె దవాఖానకు గర్భిణులు, బాలింతలు సుమారు కిలోమీటరున్నర దూరం నుంచి నడిచి లేదా ఇతర వాహనాలపై రావాల్సి వస్తోందని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలకు ఇబ్బందులు కలగకుండా దవాఖానకు రవాణా సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్.. గ్రామపంచాయతీకి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఎలక్ట్రిక్ ఆటోను కొనుగోలు చేసి, పల్లె దవాఖానకు రోగులను తీసుకురావడానికి వినియోగించుకోవచ్చని సూచించారు. ఇందుకు



అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ ఎనుగందుల నరసింహులుకు కలెక్టర్ సూచించినట్లు మాజీ ఎంపీటీసీ తెలిపారు.పల్లె దవాఖానకు వచ్చే రోగులకు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని బాలరాజు యాదవ్ కోరారు.

# మిల్లర్లు, అధికారుల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

## - ధాన్యం కొనుగోళ్లలో క్వింటాకు రూ.133 నుంచి రూ.145 వరకు నష్టం
## - రైతుల పక్షాన హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాం:
## - బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**



ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరుగుతున్నా ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు స్పందించడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి ప్రశ్నించారు. మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు, గోదాం నిర్వాహకుల అక్రమాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడారు.ధాన్యం కొనుగోళ్లలో ఒక్కో క్వింటాల్‌కు రైతు రూ.133 నుంచి రూ.145 వరకు నష్టపోతున్నారని సురేష్‌రెడ్డి ఆరోపించారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చినప్పటి నుంచి సీఎంఆర్ కోసం మిల్లులకు తరలించే వరకు అయ్యే ఖర్చులను ఎఫ్‌సీఐ భరిస్తున్నప్పటికీ హమాలీ ఖర్చుల పేరుతో రైతుల నుంచి క్వింటాల్‌కు రూ.50 వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. ఒక లారీకి అదనపు తూకం పేరుతో రూ.40 వేల వరకు కోత విధిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా రైతుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న మొత్తాలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

### డిఫాల్ట్ మిల్లులకు ధాన్యం ఎలా కేటాయిస్తారు?

డిఫాల్ట్‌గా ఉన్న రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయించడం వెనుక అధికారుల బాధ్యత ఏమిటో వెల్లడించాలని సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొందరు మిల్లర్ల అక్రమాల కారణంగా నిజాయితీగా పనిచేస్తున్న మిగతా మిల్లర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన విజిలెన్స్ దాడుల అనంతరం ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఎమ్మెల్యే విజయరమణారావు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డిఫాల్ట్ మిల్లర్ల ఫైళ్లతో సచివాలయం చుట్టూ తిరుగుతున్నారన్న ఆరోపణలపై కూడా ఎమ్మెల్యే వివరణ ఇవ్వాలని అన్నారు.రైతులకు జరుగుతున్న నష్టంపై పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు మాట్లాడటం లేదని సురేష్‌రెడ్డి ప్రశ్నించారు. మిల్లర్లు, గోదాం నిర్వాహకులు, అధికారుల మధ్య జరుగుతున్న వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఎమ్మెల్యే నిజాయితీగా రైతుల పక్షాన ఉంటే డిఫాల్ట్ రైస్‌మిల్లర్లు, సంబంధిత గోదాం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు.

### హైకోర్టును ఆశ్రయించాం

రైతులకు న్యాయం జరిగేలా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు సురేష్‌రెడ్డి తెలిపారు. సంబంధిత శాఖలు, అధికారులకు త్వరలోనే నోటీసులు జారీ కానున్నాయని, కౌంటర్లు దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించినట్లు వెల్లడించారు. రైస్‌మిల్లర్లు, గోదాం నిర్వాహకుల వ్యవహారాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎఫ్‌సీఐ నిబంధనలు పాటించని అధికారులు, మిల్లర్లు, గోదాం నిర్వాహకులపై చర్యలు తీసుకునేలా న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుండగా, కొనుగోళ్లలో రైతులకు జరుగుతున్న నష్టాన్ని చూస్తే పరిస్థితి తీవ్రత అర్థమవుతుందని పేర్కొన్నారు. వానాకాలం సీజన్ నుంచే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. రైతులను నిలువునా దోపిడీ చేస్తున్న వ్యవస్థను అడ్డుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్‌యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజన్న పటేల్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత, ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్‌కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండే శంకరయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు పెర్క రమేష్, నూనె మహేష్‌పటేల్, వీరగోని కిరణ్‌గౌడ్, దాసరి పూర్ణచేందర్, వారికీళ్ల నాగభూషణం, అబ్బోజు రాజానందం, కరెంగుల హరిష్, ఈర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాచర్ల బొప్పాపూర్ గౌడ సంఘం అధ్యక్షునిగా ముష్కం దత్తాద్రి గౌడ్

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గౌడ సంఘం అధ్యక్షునిగా ముష్కం దత్తాత్రే గౌడులు ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులు పశీదిర్ల శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా చిదుగు దేవరాజ్ గౌడ్ మహేష్ గౌడ్ ప్రధాన సలహాదారులుగా ఎల్లా గౌడ్ విష్ణు ముష్కం సత్యనారాయణ అత్యం సుదర్శన్ గౌడ్, ముష్కం అనిల్ గౌడ్, చిదుగు శ్రీనివాస్ గౌడ్, ముష్కం వినోద్ గౌడ్, ఉల్లి మహేష్ గౌడ్, మరియు సంఘం సభ్యులు చిదుగు ఎల్లా గౌడ్, ముష్కం నారాయణ గౌడ్, అతికశీ నర్సా గౌడ్ అతికశీ పర్శ గౌడ్ ముష్కం తదితరులు ఉన్నారు లక్ష్మీనారాయణ గౌడ్ అతి కం గంగాధర్ గౌడ్ ముష్కం రాజు గౌడ్ కిషన్ గౌడ్ ముష్కం రామా గౌడ్ చిదు గు సామెల్ గౌడ్ చిదు గు అంజా గౌడ్ పశీదిర్ల అంజా గౌడ్ ముష్కం విజయ్ ముష్కం వినోద్ ముష్కం వెంకట్ గౌడ్ అతికేం శ్రీనివాస్ గౌడ్ చిదుగు జాను గౌడ్ చిదుగు మొగిలి గౌడ్ చిదుగు రాజు గౌడ్ , చిదుగు రవి గౌడ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ జాగిరి శివకుమార్ గౌడ్ అతికేం శ్రీధర్ గౌడ్ ఇట్టి కార్యక్రమానికి సంఘం సభ్యులందరూ హాజరవడం జరిగింది. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకై తన సాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# లండన్‌లో ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**వేములవాడ,సెప్టెంబర్,18:ప్రజాజ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని లండన్‌లో ఆది అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు..కేక్ కట్ చేసి ఆది శ్రీనివాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆది శ్రీనివాస్‌కు లండన్ నుంచి అభిమానుల జన్మదిన శుభాకాంక్షలు..






# కాట్నపల్లిలో గణనాథునికి ప్రత్యేక పూజలు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయంలో ప్రతిష్ఠించిన గణనాథునికి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్





ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గణనాథుడికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.గణనాథుని దర్శించుకునేందుకు గ్రామంలోని భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# పిడికిలి గుర్తుకు బదులుగా అశోక చక్రం

**చొప్పదండి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలో అంబేద్కర్ విగ్రహ సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేస్తున్న పిడికిలి గుర్తుకు బదులుగా అశోక చక్రం ఏర్పాటు చేయాలని మండల బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొత్తూరు అశోక్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, కమిషనర్ నాగరాజు లకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుండేటి శివశంకర్, జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వీనర్ వడ్లూరి సుధాకర్ పాల్గొన్నారు.





# భారత్ రక్తదాన్ 2026 అవార్డుకు ఎంపికైన రాజ్‌కుమార్

## 103 సార్లు రక్తదానం చేసిన సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**

రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడుతూ సేవా స్ఫూర్తిని చాటుతున్న పెద్దపల్లి జిల్లాకు చెందిన సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్ ప్రతిష్ఠాత్మక భారత్ రక్తదాన్ 2026 అవార్డుకు ఎంపికయ్యారు. 103 సార్లు రక్తదానం భారత్ రక్తదాన్ సేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించనున్న ఉత్తమ సేవా పురస్కార కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అత్యధికంగా రక్తదానం చేసిన రక్తదాతలకు అవార్డులను అందించ నున్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 103 సార్లు రక్తదానం చేసిన సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్ను భారత్ రక్తదాన్ అవార్డుకు ఎంపిక చేశారు. 20న అవార్డు ప్రదానం రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా భావిస్తూ నిరంతరం సేవలందిస్తున్న రాజ్‌కుమార్ గౌడ్‌కు ఈ అవార్డు లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ నెల 20వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయన అవార్డును అందుకోనున్నారు.



# ప్రజల మనిషి ఆది శీనన్నకు ఘనంగా జన్మదిన వేడుకలు కొనరావుపేటలో సంబరాలు

## ఆది శీనన్నను మంత్రిగా చూడాలని ఆకాంక్ష -కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు





**కోనరావుపేట,సెప్టెంబర్.18 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 59వ జన్మదిన వేడుకలను కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానుక సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి, అనంతరం స్వీట్లు,పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానుక సత్యం మాట్లాడుతూ.. ఆది శ్రీనివాస్ ప్రజల మనిషి అని, ఆయన ద్వారానే వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో ఆది శ్రీనన్నను మంత్రిగా చూడాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్ గుప్తా, గొట్టే రుక్మిణి, జిల్లా నాయకులు నాలుక సత్యం, మండల ఉపాధ్యక్షులు కచ్చకాయల బాలరాజు, రాస రవీందర్ రెడ్డి, కోనరావుపేట సర్పంచ్ కాశీరాం, గ్రామ అధ్యక్షుడు ప్రదీప్, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వేములవాడ,సెప్టెంబర్,17:ప్రజాజ్యోతి.**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాలు ప్రసాదించాలని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు..



# హైదరాబాద్ తరలిన మేదరిమహేంద్రులు

**ఇల్లంతకుంటసెప్టెంబర్18(ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శుక్రవారం రోజు నిర్వహించిన వెదురు బొంగుల దినోత్సవం కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంకు చెందిన మేదరి మహేంద్రులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి బీసీ & రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యి వెదురు వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం కనకయ్య,శనిగరపు మల్లేశం, బొల్లం రాంసాగర్,శనిగరపు రాజమల్లయ్య, బొల్లం ధనుంజయ్, శనిగరపు మల్లేష్,శనిగరపు బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యం వద్దు గుర్తింపు కార్డులు తప్పనిసరి

## - నాగారం పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్ వరలక్ష్మి

**కోనరావుపేట, సెప్టెంబర్.18(ప్రజాజ్యోతి)**



కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ వరలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ లు) చేపడుతున్న కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు.(ఎస్ఐఆర్)ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఓటు హక్కును ధృవీకరించుకునేందుకు ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని తప్పనిసరిగా సంబంధిత బిఎల్ ఓలకు సమర్పించాలని తహసీల్దార్ సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు బి ఎల్ఓ లు, సంబంధిత అధికారులు అవగాహన కల్పించి, అవసరమైన ధృవీకరణ పత్రాలను సమర్పించేలా చొరవ తీసుకోవాలని ఆదేశించారు.....వారి వెంట అంగన్వాడి టీచర్ బి ఎల్ ఓ తీగల అంజలి, జిపిఓ గంగాధర్, పాల్గొన్నారు.

# శ్రీ గాయిత్రి స్వర్ణ కారుల సంఘం ఆద్వర్యంలో కన్నులపండుగ గా కుంకుమ పూజలు.... అన్న దానం

**ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 18 : (ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు శ్రీగాద అశోక్ చారి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ గణపతి మంటపంలో గ్రామ పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండగ గా నిర్వ హించారు, శ్రీ రామోజీ శ్రీనివాస్ భాగ్యలక్ష్మి దంపతులు తమ సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా శ్రీ గణపతి విగ్రహాన్ని శ్రీగాద అశోక్ చారి లలిత దంపతులు తమ సొంత ఖర్చులతో కొనుగోలు చేసి ఇచ్చారు, ఈ అన్నదాన కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షుడు సతీష్ కార్యదర్శి ప్రవీణ్ కోశాధికారి సంతోష్ సంఘం ప్రతినిధులు రమేష్ పురుషోత్తం సత్యనారాయణ, శేఖర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు, స్వామివారిని స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసింహులు సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్ నాయకులు బండారి బాల్రెడ్డి దర్శించుకున్నారు,మార్కండేయ గుడిలో ఘనంగా కుంకుమ పూజలుఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ ఆలయంలోని వినాయక నవరాత్రుల సందర్భంగా కుంకుమ పూజ, అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్, బొమ్మ కంటి రవి గుప్తా, బొమ్మ కంటి శ్రీనివాస్ గుప్తా, నవ్వోతు రాము గుప్తా, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్యామంతుల అనిల్, ఉప సర్పంచ్ బంగారపు బాల్ రెడ్డి, కిషన్ దాస్ పేట హనుమాన్ ఆలయం చైర్మన్ మేగీ నరసయ్య, కేశవ పెరమండ్ల ఆలయం చైర్మన్ పారిపెల్లి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రినేత్ర యూత్ వినాయక మండపంలో కుంకుమ పూజ

### - భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కౌన్సిలర్ గంగుల సంధ్యారాణి

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి పట్టణంలోని 33వ వార్డులో గల త్రినేత్ర యూత్ వినాయక మండపం వద్ద శుక్రవారం నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో కౌన్సిలర్ గంగుల సంధ్యారాణి సతీష్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. మహిళలు, భక్తుల అధిక భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. వినాయక మండపం నిర్వాహకులు కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఏర్పాట్లు చేశారు.



## ట్రినిటీ ఫార్మసీ కళాశాలలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

### ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌లో భాగంగా కార్యక్రమం

**పెద్దపెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్2026లో భాగంగా పెద్దపెల్లి పట్టణంలోని ట్రినిటీ ఫార్మసీ కళాశాలలో గురువారం హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ప్రోగ్రాం అధికారి (హెచ్ఐవీటీబీ) సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, అవగాహనపై వివరించారు. అనంతరం రిస్క్ అసెస్మెంట్ క్యూఆర్ కోడ్‌ను కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో స్కాన్ చేయించి వివరాలను సబ్మిట్ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ జి. శంకర్, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, కళాశాల సిబ్బంది, సుమారు 60 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## గణనాథులను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

### - అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 11వ వార్డులో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ శ్రీ నూగిల్ల మల్లయ్య విష్ణుపురి కాలనీ గణేష్ మండలి, గణేష్ నగర్ నాలుగో వీధిలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండళ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పూదరి అనూష మహేందర్, నాయకులు వునుకొండ రాకేష్, అమెరిశెట్టి సతీష్, శ్రీశైలం, వైద వెంకన్న, గోలి సురేష్, గట్టు శ్రీను, చెట్ల గణేష్, ఆకుల సదయ్యతో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## ముస్కానిపేట రైతులకు ఏ టి ఎం ఏ అర్ పి ఎల్ శిక్షణ

**ఇల్లంతకుంటసెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి)**





రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ముస్కానిపేట గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం రోజు రైతులకు ఏ టి ఎం ఏ అర్ పి ఎల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, పత్తి పంటల్లో నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బి జే ఆర్ అగ్రికల్చర్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. హరికృష్ణ మాట్లాడుతూ.. వరి పంటలో సన్న రకాల ఎంపిక, ఎరువుల యాజమాన్యం, పంట దశల వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పత్తి, వరి పంటల్లో పురుగులు, తెగుళ్లను ముందుగానే గుర్తించి, అవసరమైన సమయంలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులతో పాటు నాణ్యమైన ఉత్పత్తి, మెరుగైన ఆదాయం పొందవచ్చని రైతులకు వివరించారు. అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలను అధికారులు, శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఏఈఓలు అర్చన, అభిషేక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# టీబీ నిర్మూలనకు ముందస్తు గుర్తింపు, పౌష్టికాహారం కీలకం

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18: ప్రజా జ్యోతి**

టీబీ నిర్మూలనలో ముందస్తు గుర్తింపు, సకాలంలో పరీక్షలు, పూర్తి చికిత్సతో పాటు పౌష్టికాహారం ఎంతో కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. వై. పవిత్ర అన్నారు. శుక్రవారం పుట్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆమె వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం కుక్కలగూడూరు గ్రామంలో నిర్వహించిన ఎక్స్‌రే శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, టీబీ అనుమానితుల స్క్రీనింగ్‌ను పరిశీలించారు.

### రెండు వారాలకు మించి దగ్గు ఉంటే నిర్లక్ష్యం వద్దు

రెండు వారాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి తగ్గడం, కారణం లేకుండా బరువు తగ్గడం, నీరసం, ఛాతీలో నొప్పి, కఫంలో రక్తం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని డీఎంహెచ్‌ఓ సూచించారు.

### పౌష్టికాహారంతో ఆరోగ్య పరిరక్షణ

పోషకాహార లోపం వల్ల టీబీ వచ్చే ప్రమాదం పెరగవచ్చని, అందువల్ల రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్, పప్పుధాన్యాలు, గుడ్లు లేదా పాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని తెలిపారు. పొగాకు, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు.

### చికిత్స మధ్యలో మందులు ఆపొద్దు

టీబీ నిర్ధారణ అయిన వారు వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా తీసుకుంటూ పూర్తి చికిత్సా కాలాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని డా. పవిత్ర తెలిపారు. చికిత్స మధ్యలో మందులు నిలిపివేయడం వల్ల వ్యాధి తిరిగి రావడంతో పాటు మందులకు నిరోధకత ఏర్పడే అవకాశం ఉందని, స్వయంగా మందులు నిలిపివేయకూడదని సూచించారు.

### కుటుంబ సభ్యులకూ స్క్రీనింగ్

టీబీ రోగులు దగ్గు, తుమ్ముల సమయంలో మాస్క్ ఉపయోగిస్తూ నోరు, ముక్కును కప్పుకోవాలని, ఇళ్లలో, పరిసరాల్లో గాలి ప్రసరణ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. టీబీ రోగుల కుటుంబ సభ్యులు, సన్నిహిత పరిచయస్తులు ఆరోగ్య సిబ్బంది సూచన మేరకు స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు.పుట్నూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డా. సాయి సూర్య, సిబ్బంది టీబీ అనుమానితులను ముందుగానే గుర్తించి



అవసరమైన పరీక్షలకు పంపించాలని, చికిత్స పొందుతున్న రోగుల మందుల వినియోగాన్ని పర్యవేక్షించాలని డీఎంహెచ్‌ఓ ఆదేశించారు. కాంటాక్ట్ స్క్రీనింగ్‌తో పాటు ప్రజల్లో టీబీపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు."టీబీని ముందుగానే గుర్తిద్దాం.. పూర్తి చికిత్స పొందుదాం.. పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.. టీబీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అని డా. వై. పవిత్ర పిలుపునిచ్చారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం రాజీవ్ గాంధీ ప్రధాన చౌరస్తాలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఓడిపోయిన చోటే విజయాన్ని సాధించిన జననాయకుడిగా ఆది శ్రీనివాస్ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. పండు ముసలివారి నుంచి చిన్నారుల వరకు వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరి సమస్యపై స్పందిస్తూ ప్రజలతో మమేకమయ్యే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం ఏటా రూ.100 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆచరణలో ఆలయ అభివృద్ధిని విస్మరించిందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రాజన్న ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు సంబంధించిన అంశాలను సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు.ఇద్దరూ సమన్వయంతో పనిచేస్తూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, పునరుద్ధరణకు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆలయానికి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మారంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**ధర్మారం,సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండల కేంద్రంలోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ వద్ద ధర్మారం పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుర్రం సాయినాథ్, ప్రధాన కార్యదర్శి చింతల ప్రసాద్, సహాయ కార్యదర్శి దాసరి సందీప్, కోశాధికారి కుంట తిరుపతి, ఉపాధ్యక్షుడు తన్నీరు లక్ష్మీనర్సయ్య, గౌరవ అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సామల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే దేవసాని సత్యనారాయణ, విట్ట రవి, బుధరావు మహేందర్, కూరపాటి మల్లేష్, భోజన మండలి అధ్యక్షుడు గౌడ సత్యనారాయణతో పాటు పద్మశాలి మహిళలు, కుల సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గుంతలు పడిన రోడ్డుకు మరమత్తులు చేపించిన అనంతరం సర్పంచ్



**ఇల్లంతకుంటసెప్టెంబర్18(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ఇల్లంతకుంట అనంతారం గ్రామాల మధ్య నిత్యం రద్దిగా ఉండే రహదారి బ్రిడ్జి వద్ద ఇరువైపులా గుంతలు ఏర్పడి ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను వాహనచోదకులు అనంతారం గ్రామ సర్పంచ్ రజిత వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ డోజర్, జేసీబీ ల సహాయం తో బ్రిడ్జి కి ఇరువైపులా మట్టి పోసి గుంతలు పూడ్చి మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఒళ్ళల రజిత వెంకటేష్ మాట్లాడుతూ వాహన



దారుల ఇబ్బందులు చూసి తాత్కాలికంగా పరిష్కారం చేయడం జరిగిందని అధికారుల చొరవ తో పూర్తి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీష్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, గోనెపల్లి వెంకటేష్, దారవేణి పర్శరాము, గండికోట తిరుపతి, దోమకొండ కిరణ్, బొల్లం పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## బదనకల్ జెడ్పీహెచ్ఎస్‌లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**ముస్తాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**
బదనకల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రామంలో పరిశుభ్రతను కాపాడటంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇంటివద్ద, పాఠశాలలో, పరిసర ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే నాలుగు రకాల చెత్తను వేర్వేరుగా సేకరించి, గ్రామంలోని పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని విద్యార్థులకు వివరించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి తదితర వ్యర్థాలను వేరు చేయడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చని సూచించారు. విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పెంచుకుని, తమ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలకు కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని నిర్వాహకులు తెలిపారు. బదనకల్ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, పంచాయతీ కార్యదర్శి నవ్య, జెడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి హెచ్ఎం చారి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ జన్మదిన సందర్భంగా ప్రసాద వితరణ

### - భగవంతరావు నగర్ విఘ్నేశ్వర యూత్ వినాయక మండపం వద్ద కుంకుమ పూజ





**వేములవాడ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్‌లో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని టి.డబ్ల్యూ.జె.ఎఫ్ అధ్యక్షులు బొప్ప భిక్షపతి దంపతులు ప్రసాద వితరణ చేశారు. ఆది శ్రీనివాస్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు విఘ్నేశ్వరుని ఆశీస్సులతో తమ కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని, మహాలక్ష్మి అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కుంకుమ పూజ భక్తులను ఆకట్టుకుంది.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను పునఃసమీక్షించాలి

### - రైతుల ప్రయోజనాలను కాపాడేలా వాణిజ్య విధానాలు ఉండాలి

### - రైతు సమస్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18: ప్రజా జ్యోతి**
అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను వ్యవసాయ రంగంపై వాటి ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని సమగ్రంగా పునఃసమీక్షించాలని రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో వక్తలు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ఎం.బి. గార్డెన్స్‌లో సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ఏలేశ్వరం వెంకటేష్, దుర్గం నగేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. భారత రైతులకు నష్టం కలిగించే విధంగా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరగకుండా దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ కల్పించాలని వక్తలు కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, చౌకగా ఎరువులు, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సౌకర్యాలు, శీతల గిడ్డంగులు కల్పించాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు భూములు పంపిణీ చేయాలని, సెజ్‌లు, పారిశ్రామిక అవసరాల పేరుతో రైతుల భూములను కార్పొరేట్ సంస్థలకు కేటాయించడాన్ని అరికట్టాలని కోరారు. భవిష్యత్తులో ఇతర దేశాలతో వాణిజ్య, వ్యవసాయ ఒప్పందాలు చేసుకునే ముందు రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు, రైతులతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంతో పాటు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని సదస్సు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే. విశ్వనాథ్, మాజీ జెడ్పీటీసీ గోపగాని సారయ్య గౌడ్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోడిపుంజుల రాజన్న, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమామహేశ్వర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు గాండ్ల మల్లేశం, గుమ్మడి కొమురయ్య, పులిపాక రవీందర్, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకూరు లక్ష్మణ్, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్. భీమన్న, తిగుట్ల రాములు తదితరులు పాల్గొన్నారు. పిట్టల రమేష్, తూండ్ల రాజన్న తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### - వెలిచాల రాజేందర్‌రావు దంపతులు.. - హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**
విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కరీంనగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆకాంక్షించారు. శుక్రవారం సతీమణి రేఖతో కలిసి నగరంలోని జ్యోతినగర్, ప్రకాశం గంజ్, కోతిరాంపూర్, వెంకటేశ్వర కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, భారత్ టాకీస్ సమీపంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హౌసింగ్ బోర్డు కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నదానం వడ్డించారు. జ్యోతినగర్‌లోని హనుమాన్ సంతోష్ మాత ఆలయంలో పునర్నిర్మాణం చేపడుతున్న హనుమాన్ ఆలయానికి తమ వంతు సహాయంగా రూ. 5 లక్షల విరాళం అందిస్తామని రాజేందర్‌రావురేఖ దంపతులు ప్రకటించారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. విరాళం ప్రకటించినందుకు ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వాలీబాల్‌లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## - జిల్లా స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థుల ఎంపిక

## - పాఠశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీకర్




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 18( ప్రజాజ్యోతి)**

కరీంనగర్ అర్బన్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల రేకుర్తిలోని కోట విద్యాసంస్థలో నిర్వహించిన వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-17 బాలుర విభాగంలో పారమిత వరల్డ్ స్కూల్ జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించింది.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పదో తరగతి విద్యార్థులు జి. అభినవ్ యాదవ్, అభిశాంత్ యాదవ్, వనమాల విశృత్, తొమ్మిదో తరగతి విద్యార్థి కె. శివం మిలింద్ జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ విజయంతో నలుగురు విద్యార్థులు ఈ నెల 19న కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న 70వ ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 కరీంనగర్ జిల్లా స్థాయి బాలుర వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాద్‌రావు అభినందించారు. జిల్లా స్థాయిలోనూ సత్తాచాటి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రాకేశ్, వి.యు.ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, సమన్వయకర్త జి. దీప్తిరాణి, వ్యాయామ ఉపాధ్యాయులు జెట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్, కొత్తకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జోనల్ స్థాయి బాలుర క్రీడా పోటీలు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18: ప్రజా జ్యోతి**

ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం అప్పన్నపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జోనల్ స్థాయి బాలుర కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి, ధర్మారం, కాల్వ శ్రీరాంపూర్, కమాన్‌పూర్ మండలాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. రెండు రోజులుగా బాలికలు, బాలురకు వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పన్నపేట గ్రామ సర్పంచ్ ఆర్య సంతోష్, ప్యాక్స్ చైర్మన్ చింతపండు సంపత్, మండల విద్యాధికారి సురేందర్ కుమార్, మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్య సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని అన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి సురేందర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, జోనల్ స్థాయితో పాటు రాష్ట్ర స్థాయిలోనూ విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అప్పన్నపేట పాఠశాల ఉపాధ్యాయులు, నాలుగు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గశాసనసభ్యులు ఆదిశ్రీనివాస్,జన్మదినవేడుకలు

## - న్యాత.నవీన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసినకాంగ్రెస్ నాయకులు

**వేములవాడ,సెప్టెంబర్,18:ప్రజాజ్యోతి.**

వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభు త్వ విప్ ఆది శ్రీనన్న జన్మదిన వేడుకలను వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపంలోని నంది చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ గారి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఆది శ్రీనన్నకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆది శ్రీనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.న్యాత నవీన్ మాట్లాడుతూ, ఆది శ్రీనన్న నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆది శ్రీనన్న చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.యువతకు పెద్దపీట వేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తున్న ఆది శ్రీనన్న నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని న్యాత నవీన్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను పెద్ద




సంఖ్యలో కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ నిరంతరం ప్రజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు.ఆది శ్రీనన్న జన్మదిన వేడుకలు వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్, మాజీ కౌన్సిలర్ ఇప్పప్పుల అజయ్, నాగుల విష్ణు, పెంట స్వరణ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీలు, సందెల శేష్ కుమార్, నక్క నవీన్, అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొమ్మ తిరుపతి, చెందుర్తి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆదిత్య రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్బసాన్ని దినేష్ గౌడ్, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, రజనీకాంత్, నరేష్, వినయ్, ఉదయ్, బడుగు శశి, మల్లారం రాజేందర్, ప్రకాష్, రోహిత్, వంశీ రెడ్డి, తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు



పాల్గొన్నారు.

# వినాయక మండపంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

## - ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో 1000మందికి అన్నదాన కార్యక్రమం

## - ముఖ్య అతిథిగా మునిసిప ల్ చైర్మన్ పుల్కాం రాజు

**వేములవాడ,సెప్టెంబర్,18:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 1,000 మంది భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ... బొజ్జ గణపయ్య దివ్య కృపాకటాక్షాలతో, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. రాజన్న దయతో, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆది శ్రీనివాస్‌కు త్వరలోనే మంత్రి పదవిని కట్టబెట్టాలని ఆకాంక్షించారు. ఆయనకు మంత్రి పదవి లభిస్తే వేములవాడ ప్రాంతం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు



పట్టణ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అన్నదానం అత్యంత పవిత్రమైన కార్యమని, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన పార్టీ శ్రేణులకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూము మధు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పులి రాంబాబు గౌడ్, చిలక రమేష్, ఇప్పపూల



అజయ్, ముంజ ఉమేందర్, మస్తాన్, మూడపల్లి నాగరాజు, మర్రిపల్లి రాజు, మైలారం రాము, అరుణ్ తేజ చారి, పట్టణ ఆర్యవైశ్య సంఘం నేతలు, బుస్సా దశరథం, బస్సా శ్రీనివాస్, వేణు పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్ర శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ గౌతమేశ్వరాలయ చైర్మన్ గా గుండా రాజు

**మంథని, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

మంథని గోదావరి నది తీరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గౌతమేశ్వరాలయ చైర్మన్ గా గుండా రాజు ను నియమిస్తూ ఉత్తర్వులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం అందజేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేటకు చెందిన గుండా రాజు కాంగ్రెస్ పార్టీ లో సుదీర్ఘకాలంగా క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. ఆయన సేవలను గుర్తించి శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నియమించారు. శ్రీ గౌతమేశ్వరాలయ చైర్మన్ గా తనను నియమించడం పట్ల గుండారాజు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బోయినిపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా గుండారాజు అన్నారు.



# కాలిపోయిన మహిళ మృతదేహం గుర్తింపు

## - వెంకటేశ్వర ఆలయ అటెండర్ కవితగా నిర్ధారణ



**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

బొమ్మకల్ గ్రామంలోని కళ్యాణి గార్డెన్స్ సమీపంలో ఈ నెల 17న కాలిపోయిన స్థితిలో లభించిన గుర్తుతెలియని మహిళ మృత దేహాన్ని కుటుంబ సభ్యులు కవిత (47)గా గుర్తించారు. పత్రికలు, టీవీల్లో వచ్చిన వార్తలు, ఫొటోల ఆధారంగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న తల్లిదండ్రులు మృతదేహాన్ని గుర్తించినట్లు రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. కవిత మంకమ్మతోటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. సీసీటీవీ దృశ్యాల ప్రకారం ఘటనకు ముందు ఆమె తల్లి ఇంటికి వచ్చి, అనంతరం బ్యాగ్‌తో కళ్యాణి గార్డెన్స్ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. కుటుంబ సభ్యులు ఆమెకు గతంలో మానసిక ఆరోగ్య సమస్యలతో చికిత్స జరిగినట్లు, ఆత్మహత్యాయత్నాలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఘటనలో ఆమెకు తానే నిప్పంటించుకుని ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసినప్పటికీ, ఈ విషయం దర్యాప్తులో తేలాల్సి ఉంది. తమకు ఎవరిపైనా అనుమానం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక, సీసీటీవీ దృశ్యాలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు,



# దుమాల పాఠశాలలో దుస్తుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలం లో ని దుమల జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులు (డ్రెస్సులు) పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ సోమారపు శరవిందు మరియు ప్రధానోపాధ్యాయులు బుస్స శ్రీధర్ , ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు గంగయ్య , బత్తుల శ్రీకాంత్ , గోల్కొండ శ్రీధర్, బద్ద గోపి గారు, గారు మరియు అంకం శ్రీనివాస్ ,ఉల్లి దేవరాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వాలీబాల్‌లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**



కరీంనగర్ అర్బన్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రేకుర్తిలోని కోట విద్యాసంస్థలో నిర్వహించిన వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-17 బాలుర విభాగంలో పారమిత వరల్డ్ స్కూల్ జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థులు జి. అభినవ్ యాదవ్, అభిశాంత్ యాదవ్, వనమాల విశృత్, తొమ్మిదో తరగతి విద్యార్థి కె. శివం మిలింద్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19న కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న 70వ ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 కరీంనగర్ జిల్లా స్థాయి బాలుర వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో వారు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాద్‌రావు అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రాకేశ్, వి.యు.ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, సమన్వయకర్త జి. దీప్తిరాణి, వ్యాయామ ఉపాధ్యాయులు జెట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్, కొత్తకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి యవజ్జివకారగరా(జీవితఖైదు) శిక్ష

- సమర్ధవంతమైన దర్యాప్తు,బలమైన సాక్ష్యాధారాలతో సంచలన తీర్పు వెల్లడించిన జిల్లా న్యాయస్థానం. - నేరాలకు పాల్పడిన వారు శిక్షల నుండి తప్పించుకులేరు: - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. - నిందుతుని శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులకు ,పిపి , సిబ్బందికి అభినందనలు.

**వేములవాడ,సెప్టెంబర్,18:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడు కోరేపు రాజ్‌కుమార్‌కు జీవిత ఖైదుతో పాటుగా రూ.10,000/- జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ గారు శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వేములవాడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన కోరేపు రాజ్‌కుమార్‌కు,పుడారి శ్రీనివాస్ గౌడ్‌కు మధ్య గతంలో వివాదాలు ఉండేవి. ఈనేపథ్యంలో వీరికి తరచు గొడవలు జరుగగా , కోరేపు రాజ్ కుమార్ శ్రీనివాస్ గౌడ్‌ను హత్య చేయాలనే ఉద్దేశంతో 26.09.2020 రోజున పని నిమిత్తం వెళ్తున్న శ్రీనివాస్‌పై రాజ్‌కుమార్ గొడ్డలితో దాడి చేయడంతో ఆయన మృతి చెందారు.

**పోలీసుల సమర్ధవంతమైన దర్యాప్తు.**

ఈఘటనపై మృతుడి భార్య పుడారి వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసి పకడ్బందీగా దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి,కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.

**18 మంది సాక్షుల వాంగ్మూలాలు.**

కోర్టు విచారణలో భాగంగా సి ఎం ఏస్ ఎస్ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సి ఎం ఏస్ కానిస్టేబుల్ నవీన్ తదితరుల సమన్వయంతో 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజనీకాంత్ వాదనలు



వినిపించారు. శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలు మరియు సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ నిందితుడు కోరేపు రాజ్‌కుమార్‌కు జీవిత ఖైదు జైలు శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి వేములవాడ సిఐ వెంకటేశ్, పట్టణ సి ఐ వీరప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీనివాస్, రజినీకాంత్ , కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్ ,కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఏం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందిచారు.

# తండ్రి మందలించడంతో మనస్తాపం.. యువకుడి మృతి

**సైదాపూర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**



సైదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఆకునూరు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కళాశాలకు సక్రమంగా వెళ్లడం లేదని తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురైన బొజ్జ హర్షవర్ధన్ (17) అనే యువ కుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యా హ్నం సుమారు 1:30 గంటల సమయంలో హర్షవర్ధన్ ఇంట్లో దూలానికి ఉరివేసుకొని కనిపించడంతో కుటుంబ సభ్యులు వెంటనే అతడిని కిందకు దించి 108కు సమాచారం అందించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని తండ్రి పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ఘటనపై సైదాపూర్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించి, చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపట్టారు.

# ప్రపంచ వెదురు దినోత్సవం ప్రకృతికి మిత్రమైన వెదురు

**ధర్మారం, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న ప్రపంచ వెదురు దినోత్సవం నిర్వహిస్తారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ధర్మారం మండలం మేదరి సంఘం కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వెదురు వేగంగా పెరిగే సహజ వనరు. పర్యావరణ పరిరక్షణలో,గ్రామీణ ప్రజల జీవనోపాధిలో దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. వెదురుతో గృహోపకరణాలు,ఫర్నిచర్, బుట్టలు,అలంకరణ వస్తువులు తదితర అనేక ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చు. రైతులు, చేతివృత్తిదారులకు వెదురు సాగు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. ప్రకృతిని కాపాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే వెదురు వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని మేదరి కుల సంఘానికి ప్రత్యేక నిధులు కేటాయించి మా కుటుంబాలకు ఉపాధి కల్పించవలసిగా కోరారు. కులవృత్తి చేసుకుంటూ జీవిస్తున్న వారికి పెన్షన్ లు మంజూరు చేయాలని కోరారు. మేదరులను ఎస్టీ జాబితా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మండల శ్రీ కేతేశ్వర స్వామి మేదరి (మహేంద్ర) సంఘం అధ్యక్షులు పర్ల తిరుపతి ,ప్రధాన కార్యదర్శి వాసం సంతోష్, కోశాధికారి మసన సతీష్,గౌరవాధ్యక్షులు కొంటు లింగయ్య ,కార్యవర్గ సభ్యులు పర్ల నర్సయ్య మసున కనకయ్య,పోతు లచ్చయ్య,మసున రాజయ్య,మసున రాజశేఖర్ పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెస్టివల్‌కు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

# జిల్లా స్థాయి సౌత్ సైన్స్ డ్రామాలో ప్రథమ స్థానం

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు పరిశోధనాత్మక, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు సైన్స్ ఎంతో దోహదపడుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి అన్నారు. సైన్స్ జీవితంలో ఒక భాగమని, దాని ద్వారా నూతన విషయాలను తెలుసుకోవడంతో పాటు జీవన విధానంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు.కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో జిల్లా స్థాయి సౌత్ సైన్స్ డ్రామా పోటీల్లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించేందుకు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రయోగాత్మక విద్య ద్వారా విద్యార్థులు అనేక విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడంతో పాటు వాటిని విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయగలుగుతారని అన్నారు. సైన్స్‌పై పట్టు సాధించడం ద్వారా సృజనాత్మకత పెంపొందుతుందని, నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమమవుతుందని తెలిపారు. వివిధ పోటీ పరీక్షల్లోనూ సైన్స్ ప్రాధాన్యత ఎంతో ఉందని, విద్యార్థులు శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.రోబోటిక్స్‌కు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో సన్నిహిత సంబంధం ఉందని, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలంటే సైన్స్ అంశాలను విశ్లేషణాత్మకంగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సౌత్ సైన్స్ డ్రామా పోటీల్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించారు. 7వ తరగతికి చెందిన మాన్యశ్రీ పటేల్, ఎన్. ఇషిత, ఈ. శ్రీకర్‌రెడ్డి, ఎం. ఆద్య, ఎం. ఈశానా, వై. శృతిజ్ఞ, ఎన్. రేహాంశ్ సాయి, సీహెచ్. రెహాన్ కార్తికేయ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను డాక్టర్ నరేందర్‌రెడ్డి అభినందించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని, జాతీయస్థాయి పోటీలకు సైతం ఎంపిక కావాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నదయతో ఆదిశ్రీనివాస్‌కు మంత్రిపదవి రావాలి

# - మున్సిపల్ చైర్మన్

## - వెయ్యి రోజుల ప్రజా పాలనలో వేములవాడ అభివృద్ధికి రూ 1000 కోట్ల నిధులు

## - శ్రీ రాజరాజేశ్వరుని సన్నిధిలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక పూజలు

**వేములవాడ,సెప్టెంబర్,18:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శు క్రవారం పట్టణ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భీమేశ్వర స్వామివారి దేవాలయానికి చేరుకుని, ఆలయంలో స్వామివారికి పవిత్రమైన కోడె మొక్కు చెల్లించుకుని, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆది శ్రీనివాస్ పేరిట అర్చనలు జరిపించారు. ఆలయ దర్శనం పూర్తయిన అనంతరం భీమేశ్వరుని ప్రాంగణంలో భక్తులకు, స్థానిక నిరుపేదలకు, బాటసారులకు పెద్ద ఎత్తున పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... వేములవాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పురపాలక వర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలందరి తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సకల సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో నిరంతరం నిమగ్నమయ్యేందుకు, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండేందుకు అవసరమైన పూర్తి శక్తి సామర్థ్యాలు, ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. రాబోయే రోజుల్లో ఆది శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రాంతీయంగా, రాష్ట్రస్థాయిలో గొప్ప నాయకుడిగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఆది శ్రీనివాస్ దూరదృష్టి, ప్రత్యేక ఆలోచనా విధానంతో వేములవాడ ప్రాంతం రాబోయే కాలంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన వెయ్యి రోజుల ప్రజా



పాలనలో ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చి వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో నిలిపారని పుల్కం రాజు కొనియాడారు. ఆది శ్రీనివాస్ ఆలోచనా సరళి, ప్రజా సంక్షేమ విధానాలు కేవలం వేములవాడకే పరిమితం కాకుండా, యావత్తు తెలంగాణ రాష్ట్రానికే ఒక దిశా నిర్దేశంలా నిలుస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆ విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అవలంబిస్తున్నారని స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే ఒక నిజమైన బహుజన నాయకుడి జన్మదిన వేడుకలను ఈ రీతిలో ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఆయన ప్రజా జీవితంలో ఎలాంటి విఘ్నాలు లేకుండా నిండు నూరేళ్లు ప్రశాంతంగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దయాకటాక్షాలతో పాటు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆది శ్రీనివాస్ సేవలను గుర్తించి ఆయనకు త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించి, మంత్రి పదవిని కట్టబెట్టాలని పుల్కం రాజు కోరారు. బహుజన సామాజిక వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి లభిస్తే వేములవాడ నియోజకవర్గంతో పాటుగా యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆయన



నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు సంపూర్ణ అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా అందేలా ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అమలవుతున్నాయని చైర్మన్ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తరఫున, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరఫున అధిష్టానాన్ని వేడుకుంటున్నామని, ఆది శ్రీనివాస్ కు తగిన గుర్తింపుగా మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.ఆలయంలో ప్రత్యేక పూజలు, పండ్ల పంపిణీ కార్యక్రమం ముగిసిన అనంతరం, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్దకు చేరుకుని ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుంటలు, చెరువుల హద్దులు నిర్ణయించాలి

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**
పట్టణ పరిధిలోని కుంటలు, చెరువులు కబ్జాలకు గురికాకుండా వాటి హద్దులను అధికారులు వెంటనే గుర్తించి నిర్ధారించాలని కౌన్సిలర్ గాజుల రాజమల్లు కోరారు. నీటి వనరుల పరిరక్షణకు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు.శుక్రవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు ఉట్ల వరప్రదీప్, గాజుల రాజమల్లు, నాయకులు వేగోలం అబ్బాయిగౌడ్, గాదాసు రవీందర్, ఈర్ల శేఖర్, కందునూరి కుమార్, ఓదెలు తదితరులు మాట్లాడారు. పట్టణ పరిధిలో సుమారు 14 కుంటలు, చెరువులు ఉన్నాయని, వాటిలో అనేకం ఆక్రమణలకు గురయ్యే పరిస్థితి నెలకొందని తెలిపారు.గాజుల రాజమల్లు మాట్లాడుతూ.. కౌన్సిల్ సమావేశంలో కుంటలు, చెరువుల పరిరక్షణకు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులను నిర్ధారించాలని కోరారు.ఉట్ల వరప్రదీప్ మాట్లాడుతూ.. పట్టణంలోని నీటి వనరులను కాపాడేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. హద్దులు స్పష్టంగా ఉంటే ఆక్రమణలను అరికట్టే అవకాశం ఉంటుందన్నారు.వేగోలం అబ్బాయిగౌడ్ మాట్లాడుతూ.. కుంటలు, చెరువుల భూములు ఆక్రమణలకు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన హద్దులను గుర్తించాలని కోరారు. భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.గాదాసు రవీందర్ మాట్లాడుతూ.. కాల్వ నాని కుంట, గోపాల్‌రావు కుంట, తుత్తూరుల కుంట, పద్మనాభని కుంట, మర్రికుంట, భూమయ్య కుంట, చందా కుంట, నరసయ్య కుంట, మాలకుంట, కుమ్మరి కుంట, బ్రాహ్మణ కుంట, నాగయ్య కుంట, అబ్దుల్ రెహమాన్ కుంట, ఊరుచెరువు తదితర నీటి వనరులపై సమగ్ర సర్వే నిర్వహించాలని అన్నారు.ఈర్ల శేఖర్ మాట్లాడుతూ.. కౌన్సిల్ తీర్మానాన్ని అమలు చేసి కుంటలు, చెరువుల హద్దులను నిర్ణయించాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.కందునూరి కుమార్ మాట్లాడుతూ.. చెరువులు, కుంటల పరిరక్షణ కోసం పార్టీలకతీతంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఓదెలు మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని నీటి వనరులను గుర్తించి వాటి హద్దులను నిర్ణయించాలని అన్నారు. కుంటలు, చెరువుల పరిరక్షణలో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఎస్సారెస్పీ భూములపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

**సైదాపూర్: సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)**
మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామ పరిధిలో ఎస్సారెస్పీకి సంబంధించిన భూములను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాలుగు సర్వే నంబర్ల పరిధిలో ఉన్న సుమారు 24 ఎకరాల భూమిని సందర్శించిన కలెక్టర్.. భూమి స్థితిగతులు, ప్రస్తుతం ఏ విధంగా వినియోగంలో ఉందనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.భూమికి సంబంధించిన రికార్డులు, సర్వే నంబర్లు, విస్తీర్ణం తదితర వివరాలపై సైదాపూర్ తహసీల్దార్ జి.శ్రీనివాస్ గౌడ్‌ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ భూమిని భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు వినియోగించే అవకాశం, అందుకు అనుకూలంగా ఉన్న పరిస్థితులపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు.అలాగే భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి, సర్వే నంబర్ వారీగా పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి ప్రస్తుత పరిస్థితి, విస్తీర్ణం, రికార్డుల్లో నమోదైన వివరాలను స్పష్టంగా అందుబాటులో ఉంచాలని సూచించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ జి.శ్రీనివాస్ గౌడ్, సర్వేయర్ మనోజ్‌తో పాటు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# స్త్రీ లేకుంటే గమనం లేదుడ స్త్రీ లేకుంటే అసలు ఈ సృష్టే లేదు!

- మహిళల గౌరవం, సమాన హక్కుల సందేశంతో గోడలవాడ యువసేన ఆధ్వర్యంలో వినూత్న గణనాథుడి కొలువు - భావితరాల నుంచి రేపటి తరాల వరకు మహిళా గొప్పతనాన్ని చాటిచెప్పే సామాజిక స్పృహతో కూడిన ప్రత్యేక కాన్సెప్ట్

**కోరుట్ల, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి**
స్త్రీ లేకుంటే గమనం లేదుడ స్త్రీ లేకుంటే అసలు ఈ సృష్టే లేదు అనే మహోన్నత సందేశాన్ని సమాజానికి అందిస్తూ గోడలవాడ యువసేన (జీడీవై) ఆధ్వర్యంలో వినూత్న ఆలోచనతో గణనాథుడిని కొలువుదీర్చే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మహిళల పట్ల గౌరవం పెంపొందించడం, వారికి సమాజంలో సమాన హక్కులు కల్పించాలనే అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు.

**- వినాయక ఉత్సవాలకు సామాజిక సందేశం జోడింపు**

సాధారణంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తాయి. అయితే గోడలవాడ యువసేన ఈసారి భక్తితో పాటు సామాజిక బాధ్యతను మేళవిస్తూ ప్రత్యేక కాన్సెప్ట్‌ను రూపొందించడం విశేషంగా నిలుస్తోంది. మహిళా శక్తి, మహిళా గౌరవం, కుటుంబ వ్యవస్థలో స్త్రీ పాత్ర, సమాజ నిర్మాణంలో మహిళల కీలక భాగస్వామ్యాన్ని చాటిచెప్పే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.స్త్రీ లేకుండా కుటుంబం లేదుడ కుటుంబం లేకుండా సమాజం లేదుడ సమాజం లేకుండా సృష్టి కొనసాగింపు సాధ్యం కాదనే సత్యాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ ఈ వినూత్న ఆలోచనను ముందుకు తీసుకువెళ్తున్నారు.

**- మహిళలకు సమాన హక్కులు కల్పించాలి**

మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నప్పటికీ, ఇంకా అనేక ప్రాంతాల్లో వివక్ష, అసమానతలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. మహిళలను కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం చేయకుండా విద్య, ఉపాధి, నిర్ణయాధికారం, సామాజిక గౌరవం వంటి అన్ని అంశాల్లో సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలను గౌరవించడం అంటే కేవలం మాటల్లో ప్రశంసించడం కాదని, వారి హక్కులను గౌరవించడం, వారి నిర్ణయాలను విలువైనవిగా భావించడం, సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించడం ద్వారానే నిజమైన గౌరవం లభిస్తుందని ఈ కాన్సెప్ట్ ద్వారా సందేశం ఇస్తున్నారు.

**- భావితరాలకు ఆదర్శంగా నిలిచే ఆలోచన**

నేటి తరానికి మాత్రమే కాకుండా రాబోయే తరాలకు కూడా మహిళా గొప్పతనాన్ని తెలియజేయాలనే లక్ష్యంతో గోడలవాడ యువసేన ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. చిన్నారులు, యువత, ప్రజల్లో మహిళల పట్ల గౌరవ భావన పెంపొందించేందుకు ఇలాంటి సామాజిక సందేశాలు ఎంతో అవసరమని నిర్వాహకులు అభిప్రాయ




పడుతున్నారు.మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ ఉద్దేశ్యమని తెలిపారు.

**- భక్తితో పాటు బాధ్యతను గుర్తుచేసే గణనాథుడు**

వినాయకుడి కొలువు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగా కాకుండా, సమాజానికి ఒక చైతన్య సందేశాన్ని అందించే వేదికగా నిలవాలని గోడలవాడ యువసేన ఆకాంక్షిస్తోంది. మహిళల పట్ల గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రజల్లో బలంగా నాటేందుకు ఈ ప్రత్యేక కాన్సెప్ట్‌ను రూపొందించారు.ప్రతి ఇంట్లో ఆడబిడ్డను గౌరవించాలి, ప్రతి మహిళకు భద్రత కల్పించాలి, ప్రతి రంగంలో సమాన అవకాశాలు అందించాలి అనే సందేశం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా వినిపిస్తోంది.

**- గోడలవాడ యువసేనకు అభినందనలు**

భక్తి కార్యక్రమాలకు సామాజిక ప్రయోజనాన్ని జోడిస్తూ, మహిళా గౌరవం వంటి కీలక అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న గోడలవాడ యువసేన ఆలోచనను పలువురు అభినందిస్తున్నారు. యువత సమాజంలో మార్పుకు దోహదపడే విధంగా ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.మహిళల గౌరవం, సమాన హక్కులు, సామాజిక చైతన్యం అనే అంశాలను ప్రధానంగా తీసుకుని నిర్వహిస్తున్న ఈ వినూత్న గణనాథుడి కొలువు కార్యక్రమం ప్రజల్లో ఆలోచన రేకెత్తించేలా నిలుస్తోంది.స్త్రీని గౌరవిద్దాం సమాన హక్కులు కల్పిద్దాం సమసమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అనే సందేశంతో గోడలవాడ యువసేన ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది.

# గణేశ్ నిమజ్జనానికి ఘనంగా ఏర్పాట్లు

## - గతేడాది కంటే పెరిగిన బడ్జెట్.. నగరవ్యాప్తంగా అలంకరణ, విద్యుత్ కాంతులు

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి )**

గణేశ్ నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ ఏర్పాట్లు ప్రారంభించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు నగరాన్ని విద్యుత్ కాంతులు, అలంకరణలతో ముస్తాబు చేయాలని నిర్ణయించింది.గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావుతో చర్చించారు. శుక్రవారం నగరంలోని సీతారాంపూర్, ఆరెపల్లి, మెహర్‌నగర్, వావిలాలపల్లి, ప్రశాంత్‌నగర్, ఆదర్శనగర్, డాక్టర్స్‌స్ట్రీట్, అశోక్‌నగర్, చైతన్యపురి, మార్వాడీ మందిర్, కోతిరాంపూర్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి వివిధ మండపాల్లో కొలువుదీరిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిమజ్జన ఉత్సవాల ఏర్పాట్లపై మేయర్, డిప్యూటీ మేయర్‌తో ఆయన చర్చించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

**రూ.1.50 కోట్లకు పెరిగిన బడ్జెట్**

నిమజ్జన ఉత్సవాల నిర్వహణ కోసం గతేడాది రూ.70 లక్షలు కేటాయించగా, ఈసారి సుమారు రూ.1.50 కోట్లను కేటాయించినట్లు నగరపాలక సంస్థ వర్గాలు తెలిపాయి. నగరంలోని ప్రధాన కూడళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక అలంకరణలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు తాగునీరు, ప్రసాదం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంచనున్నారు. గణనాథుల ఊరేగింపునకు ఇబ్బందులు కలగకుండా నగరంలోని రహదారులపై గుంతలను గుర్తించి ప్యాచ్‌వర్క్ పనులు చేపడుతున్నారు.

**తొలిసారిగా కార్పొరేషన్‌లో వినాయకుడి ప్రతిష్ఠ**

కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో తొలిసారిగా వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం ఈ ఏడాది ప్రత్యేకతగా నిలిచింది. నూతన పాలకవర్గం ఏర్పడిన అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో గణనాథుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ.. గణేశ్ నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్ వెలుగులు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సూచనల మేరకు ఉత్సవాల ఏర్పాట్లను విస్తృతంగా చేపడుతున్నామని వారు తెలిపారు.కేంద్ర మంత్రి పర్యటనలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

## - మంథనిలో వినాయక మండపాలను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు










**మంథని, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంథని పట్టణంలో నెలకొల్పిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు గణనాథులకు చేశారు. శ్రీ ఓంకారేశ్వర దేవాలయం (మహాబల యూత్), మందాట గజానన సంస్థ, పోచమ్మవాడ లోని రైతు కార్మిక, నడివిధి గజానన సమస్త, రైతు గజానన మండలి, రావుల చెరువు కట్ట లోని మంథని క రాజా యూత్, హిందూసేన, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని, లక్ష్మీనారాయణ గుడి విధిలోని త్రిశూల్ యూత్, గరుడ యూత్, రాణిరుద్రమదేవి టీం, రాజీవ్ నగర్ లోని గణనాథుణ్ణి, ధార్మిక్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ముత్యాలమ్మవాడ గణనాథుణ్ణి, అంబేద్కర్ నగర్ లో భీం రావ్ యూత్, అంబేద్కర్ నగర్ యూత్, గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి, పెంజరుకట్టలోని సార్వజనిక్ గజానన మండల్, బామ్ భోలేనాథ్ యూత్ గణనాధులను, రెడ్డి సంఘంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గణనాధుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని కోరారు. అనంతరం గణనాధుల వద్ద అర్చకులు కమిటీ సభ్యులు వేదమంత్రాలతో ఆశీర్వదించి కమిటీ సభ్యులందరూ శాలువాలతో మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు.

# జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా అనంతుల రమేష్

**కరీంనగర్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**



DISTRICT CONGRESS COMMITTEE
KARIMNAGAR

Dr. Medipalli Sathyam
President
M.L.A. Choppadandi

Date :

ORDER

Sri. ANANTHULA RAMESH S/o. Laxmaiah R/o. Kisan nagar, Karimnagar is hereby appointed as the Spokes Person for District Congress Committee, Karimnagar.

Sri. Anantula Ramesh is here by requested to strive hard for the upliftment of the party under the leadership of, Mallikarjun Kharge ji, President AICC, Smt. Sonia Gandhi ji, AICC Leader, and Sri. Bomma Mahesh kumar Goud, President Telangana Pradesh Congress Committee.

This appointment is with immediate effect.

Dr. Medipalli Sathyam
President

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా అనంతుల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం శుక్రవారం నగరంలోని క్యాంప్ కార్యాలయంలో రమేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రమేష్ కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, దుష్ప్రచారాన్ని వాస్తవాలతో ప్రజలకు వివరించడంతోపాటు కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.



# ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా పరిశీలించాలి

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 18:(ప్రజా జ్యోతి)**

పట్టణంలోని 8వ వార్డు మార్కండేయ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాను తహసీల్దార్ బషీరుద్దీన్, కౌన్సిలర్ చింతల రాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా జాగ్రత్తగా పరిశీలన చేపట్టాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఓటర్ల వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని గుర్తించి సరిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం మార్కండేయ కాలనీలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. కాలనీ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జ్వరం, దగ్గు, జలుబు తదితర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వార్డు సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను సందర్శించిన ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి

### - మండప నిర్వాహకులకు భద్రతా సూచనలు, జాగ్రత్తలు

**వేములవాడ,సెప్టెంబర్,18:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులతో మాట్లాడి, వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు.మండపాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ వైర్లు, పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని తెలిపారు.అదేవిధంగా లౌడ్‌స్పీకర్లను నిబంధనలకు అనుగుణంగా ఉపయోగించాలని వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు మండప నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.



# నగరపాలక సంస్థ ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి

## అద్దె బకాయిల వసూళ్లకు ప్రత్యేక చర్యలు: కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)**

నగరపాలక సంస్థ అభివృద్ధికి ఆదాయ సేకరణ అత్యంత కీలకమని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. నగరపాలక సంస్థకు చెందిన వ్యాపార సముదాయాల అద్దెలు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బకాయిల వసూళ్లతో పాటు ఇతర ఆదాయ వనరుల సమీకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందితో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న నగరపాలక సంస్థ వ్యాపార సముదాయాల అద్దెల వసూళ్లు, బకాయిలు, ఇతర ఆదాయ వనరులపై అధికారులతో సమీక్షించారు.సవరన్ స్ట్రీట్, శాతవాహన యూనివర్సిటీ తదితర ప్రాంతాల్లో నగరపాలక సంస్థకు చెందిన వ్యాపార సముదాయాల్లో కొనసాగుతున్న క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలను ఆర్వోలు, ఆర్ఐల వారీగా కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. దుకాణాల నుంచి రావాల్సిన అద్దెలు, పెండింగ్ బకాయిలపై ఆరా తీసి, వాటి వసూళ్లకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు చెందిన వ్యాపార దుకాణాల నుంచి ప్రతి నెల అద్దెలను నిర్ణీత గడువులోగా వసూలు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలను వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.నగరపాలక సంస్థ నుంచి దుకాణాలను అద్దెకు తీసుకుని అద్దెలు, బకాయిలు చెల్లించకుండా



ఉన్న వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసులకు స్పందించని అద్దెదారులపై నగరపాలక సంస్థ ఒప్పంద నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న దుకాణాలకు ఓపెన్ ఆక్షన్ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే నగరపాలక సంస్థకు చెందిన వ్యాపార సముదాయాల వద్ద ఉన్న మౌలిక వసతుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలించి, రెవెన్యూ విభాగం అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.సమావేశంలో అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, ఆర్వోలు భూమానందం, నియాజ్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు మండలాల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిది ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**

సిరిసిల్ల నియోజకవర్గం లోని ఎల్లారెడ్డిపేట మండలంలో మహిళా సీనియర్ నాయకురాలు, బొమ్మన వేణి పరుశరాములు, కదిరే రేణుక, కదిరే భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో, వీర్నపల్లి మండలం నుండి సీనియర్ నాయకులు బండి శ్రీహరి,. మండేపల్లి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం నుండి బందెల రాజు ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి యువ నాయకుడు సయ్యద్ జావిద్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం దాదాపు 200 మంది స్వచ్ఛందంగా తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరడం జరిగింది. టిఆర్ఎస్ లో చేరడానికి వచ్చిన కార్యకర్తలను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సెప్టెంబర్ 20న కొడంగల్ లో కవితక్క పాంచ జన్య సంకల్ప సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలో అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పార్టీ చీఫ్ కవితక్క అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులు కవితక్కకు బ్రహ్మరథం పట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితక్క ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని, ఉద్యమకారుల, సింగరేణి కార్మికుల, ఆటో కార్మికుల, నిరుద్యోగుల పక్షాన, నేరెళ్ల బాధితులకు న్యాయం, పోలీసు ఉద్యోగాల పెంపు ఇంకా ప్రజా సమస్యల పరిష్కారం చేయాలంటూ ఉద్యమాలు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. కవితక్క ప్రతిపాదిస్తున్న పాంచజన్య పథకాలు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ప్రజలు



ముందుకు రావడం జరుగుతుందన్నారు. మహిళలు, యువకులు, ప్రజలు పార్టీలో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2029లో తెలంగాణకు కల్వకుంట్ల కవితక్కను ముఖ్యమంత్రి చేయడమే మన అందరి లక్ష్యం అన్నారు. కవితక్క ఆశయాలు, పాంచజన్య సూత్రాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్ళి, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి రావాలన్నారు. సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేయాలని మజీద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరి రాజేష్, మల్లవ్వ, లాస్య, లచ్చవ్వ, బొమ్మన వేణి పద్మ, పుష్పలత, ఎల్లవ్వ, మంజుల, పూజిత, అల్లే సత్తవ్వ, నర్సయ్య, అనసూయ, గంగారాణి, బుధవ్వ, నిమ్మల లావణ్య, మాధవి, అఖిల, తమ్మినవేని మల్లయ్య, ఈశ్వరవ్వ, శిరీష, దుర్గమ్మ, జ్యోతి, ముస్తాబాద్ మండల నాయకులు మార్వాడి దేవరాజు పాల్గొన్నారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు ప్రదానం..

## - ఉత్తమ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలి.ఎంఈఓ హరిప్రసాద్..





**ముత్తారం, సెప్టెంబర్ 18: (ప్రజా జ్యోతి)**

మండలంలోని ఉపాధ్యాయులు సేవలను, విద్యారంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి సత్కరించే ఉద్దేశంతో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం టి జి ఎం ఎస్ ద్వారా దర్యాపూర్‌లో ఎంఈఓ హరి ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 15 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించారు. అవార్డు గ్రహీతల్లో జడ్.పి.హెచ్.ఎస్ పోతారం జిహెచ్ఎం ఐ. లక్ష్మీరాజం, కే జి ఎం ఎస్ దర్యాపూర్ ప్రిన్సిపాల్ ఖ. సంతోష్ కుమార్, కేజీబీవీ ముత్తారం స్పెషల్ ఆఫీసర్ +. స్వప్న, ఎంపీపీ ఎస్ ఖమ్మంపల్లి ఐ. మల్లయ్య, పోతారం౹ా. సత్తయ్య, జడ్పీహెచ్ఎస్ ముత్తారం ౹ాూ (గ్రాష్ట్రంఅమ్మేశ్రీ)౹ా. సూర్యప్రకాశ్, జడ్పిహెచ్ఎస్ ఖమ్మంపల్లి ౹ాూ ఇంగ్లీష్ టీ. మల్లయ్య,౹ూనూ పోతారం ౹ాూ తెలుగు ు. రజిత, పీజీఎంఎస్ దర్యాపూర్ పీజీటీ సివిక్స్౹ా. స్వర్ణలత, కేశనపల్లి ౹ా+ు జు. లక్ష్మణ్, మైదంబండ ౹ా. తిరుపతి, మచుపేట ఖ. సృజన, కాజీపల్లి ౹ా+ు జీ. వెంకటేష్, ఖమ్మంపల్లి ఐ. మమత, ముత్తారం బయోలాజి ు. రాధిక, దర్యాపూర్ స్వర్ణలత అవార్డులు అందుకున్నారు. ఈ వేడుకకు దర్యాపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ముత్తారం కాంప్లెక్స్ హెచ్ఎం పద్మ, ౹ూనూ ఖమ్మంపల్లి ఇన్‌చార్జి హెచ్ఎం సునీల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ హరి ప్రసాద్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి నిబద్ధత, సేవలను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరమని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, వారు మరింత స్ఫూర్తిదాయకంగా పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం వేడుకగా, ఘనంగా నిర్వహించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యాశాఖ సిబ్బందిలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

# ఏ ఐ ఎస్ బి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో పోస్ట్ కార్డు ఉద్యమం

## - తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పెండింగ్ రీ ఎంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ నిధులను విడుదల చేయాలి

## - ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్



**కొత్తపల్లి సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)**

ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డు ద్వారా ఉత్తరాలు పంపారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక విద్యార్థిని విద్యార్థులు కళాశాల యజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరం దురదృష్టకరమని అన్నారు. దేశంలో నిరుద్యోగుల సమస్యపై విద్యార్థుల సమస్యపై నిరంతరం పోరాడే లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కూడా ఈ విషయంపై స్పందించాలని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. జెన్ జీ ఉద్యమాలకు నిరంతరం మద్దతిస్తామని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు విద్యార్థుల సమస్యలపై తెలంగాణ రాష్ట్రంలో స్పందించడం లేదని దీనిపై స్పష్టమైన శ్వేత పత్రం విడుదల చేయాలని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో 420 హామీలను ఇచ్చిందని వాటిని తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ౼ాూదీ నాయకులు గణేష్ సుహాస్, మనితేజ, వినోద్, వంశీ, ప్రవీణ్, శ్రీకర్, సాయి , రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మాసిన్ చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి శ్రీనివాసులు

**కోనరావుపేట,సెప్టెంబర్.18 (ప్రజాజ్యోతి)**

వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వైభవంగా నిమజ్జనం చేయాలని వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శు కవారం కోనరావుపేట మండల కేంద్రంలోని మాసాన్ చెరువును ఆయన పరిశీలించారు. నిమజ్జనం జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యుత్ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, పోలీసులు సమన్వయంతో సేవలు అందించాలని, పారిశుద్ధ్య పనులు పక్కాగా చేయించాలని, క్రేన్లు ఏర్పాటు చేసి చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. భక్తులందరూ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై బి రామ్మోహన్, గ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరాం, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# తనుశ్రీ ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తనుశ్రీ ఇన్ఫ్రా డెవలపర్స్ హెడ్ ఆఫీస్ లో శుక్రవారం తనుశ్రీ సిఎండి ఎలుక సంతోష్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తనుశ్రీ కుటుంబ సభ్యులు ఎలుక సంతోష్ త్రివేణి, కూతుర్లు తనుశ్రీ, వైనవి ఆధ్వర్యంలో వినాయకునికి మొక్కలు సమర్పించి నిమజ్జనాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డి జ్యోతి, కొంపెల్లి కవిత, సౌమ్య రెడ్డి,లలిత,రుచిత, శ్రేయాన్స రెడ్డి, పునర్నవిక రెడ్డి,శ్రీ గీత,తన్వి,శ్రీకృతి,సంజన, పోతుగంటి గణేష్,నరేష్, వాసాల శ్రీనివాస్,రఘుపతి,అంజన్న,మహమ్మద్ అఖిల్, సంపత్,సాయి రుత్విక్,విష్ణు, రిపోర్టర్ కొంపెల్లి శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కావాలి,

## - గ్రామ సర్పంచ్ మల్లేష్‌గౌడ్,

**ఎండపల్లి, సెప్టెంబరు 18, ప్రజాజ్యోతి**

పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మండలంలోని గుల్లకోట సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ అన్నారు. గ్రామంలో స్వచ్ఛత హి సేవ. స్వభావ స్వచ్ఛత.. సంస్కార్ స్వచ్ఛత' కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. స్వచ్ఛ భారత్,స్వచ్ఛ గుల్లకోట'గా గ్రామాన్ని తీర్చిదిద్దుతామన్నారు. పంచాయతీ సిబ్బందికి ఆరోగ్య బీమా చేయించామని, ముగింపు కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొమురయ్య, హెచ్‌ఎం మునిందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# జగన్ కుటుంబానికి రూ.10 లక్షల సాయం,

## - కేటీఆర్‌ను కలిసి కోరిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,

## - ఆత్మహత్యలు చేసుకోవద్దు, అండగా ఉంటామని సూచన,

**ఎండపల్లి, సెప్టెంబరు 18, ప్రజా జ్యోతి ,**

ఎండపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్ కుటుంబానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో జగన్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేటీఆర్‌ను కలిశారు. జగన్ కుటుంబ పరిస్థితిని వివరించి, పార్టీ తరపున ఆర్థిక సాయం చేయాలని కోరారు.దీనిపై స్పందించిన కేటీఆర్. జగన్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ కార్యకర్తలు ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. అనంతరం జగన్ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించారు.కొప్పుల ఈశ్వర్‌తో పాటు ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం, మారం జలంధర్‌రెడ్డి, కల్వల గంగాధర్‌రావు, ముత్యం బలరాంరెడ్డి, రాంచందర్‌గౌడ్, మాధవరావు, సందీప్, కల్వల తేజ, దూస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతే సేవలో విద్యార్థులకు పోటీలు

## - విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు.

## - గెలిచిన విజేతలకు బహుమతుల ప్రదానం..

**ముత్తారం సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

ఓడేడు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఓడేడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, పరిశుభ్రతపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అద్భుతమైన కార్యక్రమమని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మేధాశక్తి తో పాటు విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో, స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని విద్యార్థులు పరిశుభ్రతపై



అవగాహన కలిగి బాధ్యతగా మెలగాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, గ్రామ కార్యదర్శి బూర్ల రాజేందర్, వార్డు సభ్యులు కొలిపాక లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి, జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు..

# రైతుల సమక్షంలోనే భూ రీసర్వే

## - హద్దుల్లో పొరపాట్లు ఉండొద్దు..

## కలెక్టర్ చిత్రా మిశ్రా

## - చిగురుమామిడి మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన





**చిగురు మామిడి/సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి,**

రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే భూముల రీసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె చిగురుమామిడి మండల పరిధిలోని ఉల్లంపెల్లి, గునుకులపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.

ఉల్లంపెల్లి గ్రామంలో డిజిటల్ పరికరాల సహాయంతో నిర్వహిస్తున్న భూ సర్వేను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆధునిక సాంకేతికతతో సర్వే చేస్తున్నందున హద్దుల నమోదులో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామంలో రెండు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, ఇప్పటివరకు 605 ఎకరాల సర్వే పూర్తయిందని తహసీల్దార్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఉల్లంపెల్లిలోని "ఓదెల మల్లన్న గుట్ట" వద్ద నర్సరీ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి, ప్రోటోకాల్ నిబంధనల మేరకు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.గునుకులపల్లి - చిగురుమామిడి రోడ్డు మార్గాన్ని కలెక్టర్ పరిశీలించారు. లంబాడిపల్లి మీదుగా 7.5 కిలోమీటర్ల పొడవు, 5.5 మీటర్ల వెడల్పుతో ఈ ఇంటర్మీడియట్ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 6.5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి "హ్యామ్" పథకం కింద నిధులు మంజూరై, ప్రస్తుతం టెండర్ల దశలో ఉందన్నారు. మిగిలిన 1 కిలోమీటరు రోడ్డు నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే ఇందుర్తి, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలకు ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో షర్మిల, తహసీల్దార్ కనుకయ్య, డీపీఆర్ఈ జనార్ధన్, ఎంపీడీఓ రామ్మోహన్ చారి, పీఆర్ ఏఈ నిరంజన్, సర్పంచులు ఆకవరం భవాని,అలువాల శంకర్, గుణుకుల మధుసూదన్ రెడ్డి,సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి

- గ్రామాల్లో బెల్టు షాపుల నివారణకు చర్యలు తీసుకోండి
- మంథని మండల స్థాయి సమీక్షా సమావేశంలో సమస్యలపై గల మెత్తిన సర్పంచులు





**మంథని, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం చూపాలని మంథని మండల మండల సమీక్ష సమావేశంలో సర్పంచ్ లు గలమెత్తారు. మంథని ఎంపీడీవో సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ ప్రత్యేకాధికారి పూర్ణచందర్ అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ లు తమ గ్రామ పంచాయతీలలోని పలు సమస్యలను సభలో గళమెత్తారు. పాఠశాలల్లో తాగునీటి సౌకర్యాల కొరత,విద్యార్థుల నమోదు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాల ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో బెల్టు షాపుల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. చేయూత కొత్త పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, జలసిరి పథకం, సాగునీటి కాలువల ఆక్రమణలు, స్వచ్ఛత సేవ కార్యక్రమం, రెవెన్యూ సంబంధిత అంశాలపై విస్తృతంగా చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచులు లేవనెత్తిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, వాటిని త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపిడిఓ శ్రీజారెడ్డి, ఎంఆర్ఓ ఆరిఫుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, విద్యుత్ సలహా సలహా మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వివిధ గ్రామాలకు చెందిన 26 మంది సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రీ సర్వేపై గ్రామసభలు

**ముస్తాబాద్: సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండలంలోని గూడూరు, మొర్రాయిపల్లి, తెర్లమద్ది, మొర్రాపూర్ గ్రామాల్లో శుక్రవారం రీ సర్వే కార్యక్రమంపై గ్రామసభలు నిర్వహించారు. రీ సర్వే ప్రక్రియ, భూ వివరాల పరిశీలన, ప్రజలకు అందించే సేవలపై గ్రామస్థులకు అధికారులు అవగాహన కల్పించారు.మొర్రాయిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గౌరవ అదనపు కలెక్టర్ పాల్గొని రీ సర్వే కార్యక్రమం వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్, గిర్దావర్, సర్వేయర్, గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రీ సర్వేకు సంబంధించి ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేసి, భూ వివరాల విషయంలో ప్రజలు సహకరించాలని సూచించారు.



# పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కొడిమ్యాల,సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి):**

మండలంలోని హిమ్మత్రావుపేట అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మల్యాల అనసూర్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ పునుగోటి కృష్ణారావు మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, 3 నుంచి 6 ఏళ్ల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే అనుబంధ పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆరు నెలల నుంచి మూడేళ్ల పిల్లలకు అందించే బాలామృతాన్ని ప్రతిరోజూ సరైన మోతాదులో తినిపించాలని తల్లులకు సూచించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ ఉమా, వార్డు సభ్యురాలు లత, అంగన్వాడీ టీచర్లు రాజమణి, సుశీల, మౌనిక, సుజాత, కనకమ్మ, ఆశ కార్యకర్త రజిత, గర్భిణులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# ఘనంగా 'పోషణ మాసం' అవగాహన కార్యక్రమం,





**జగిత్యాల రూరల్,సెప్టెంబర్18 (ప్రజాజ్యోతి):**

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి అంగన్వాడీ కేంద్రాలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ లావణ్య, ప్రధానోపాధ్యాయులు గంగాధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ... పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య, సంపూర్ణ పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులూ తమ పిల్లల పెరుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని, వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని అందించాలన్నారు. అలాగే దైనందిన ఆహారంలో చక్కెర, ఉప్పు, నూనె, మసాలాల వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారం, శేఖర్, సరిత, సవిత, సునీత, దేవి, శ్రీకాంత్, సుచరిత, వనిత, కామేశ్వరిలతో పాటు అంగన్వాడీ టీచర్లు పద్మ, శిరీష, భాగ్య మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మారంలో ఘనంగా ప్రభుత్వ విప్ ఆది శీనన్న పుట్టినరోజు వేడుకలు



**కోనరావుపేట,సెప్టెంబర్.18 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిపాక దేవరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆది శీనన్న మరెన్నో పెద్ద పదవులు పొందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న, గ్రామ ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ ఈప్ప రాములు, మండల ప్రధాన కార్యదర్శి అతికం శ్రీనివాస్, నాయకులు నక్క పరశురాములు, దడిగే తిరుపతి, శివరాత్రి శ్రీనివాస్ బొడ్డు కిషన్ ,జాఫ నాగయ్య, అతికం నాగరాజు, కిసరి హనుమాన్లు, లింగయ్య కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహకార ఎన్నికలు నిర్వహించాల్సిందే:

- నామినేటెడ్ విధానంపై 'జగిత్యాల' చైర్మన్ల ఆగ్రహం
- జి.ఓ. 432ను ఉపసంహరించుకోవాలి - జగిత్యాల జిల్లా ప్యాక్స్ చైర్మన్ల ఫోరమ్ డిమాండ్



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్18 (ప్రజాజ్యోతి):**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాలను నామినేటెడ్ పద్ధతిలో నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెంబర్ 432ను జగిత్యాల జిల్లా సహకార సంఘాల చైర్మన్లు, ఫోరమ్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరమ్ నాయకులు మాట్లాడారు.సహకార వ్యవస్థకు రైతులే వెన్నుముక అని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి రైతు భాగస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతి ద్వారా ప్రభుత్వం రాజకీయ జోక్యాన్ని పెంచాలని చూడటం సరికాదన్నారు. సహకార సంఘాల స్వయం ప్రతిపత్తిని కాపాడుకోవడానికి, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికలే మార్గమని స్పష్టం చేశారు.ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 31 సహకార సంఘాల అధ్యక్షులు గౌరవ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించని పక్షంలో న్యాయపోరాటంతో పాటు రైతులలో చైతన్యం తెచ్చి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా ప్యాక్స్ చైర్మన్ల ఫోరమ్ అధ్యక్షులు రాజ సుమన్ రావు, నాయకులు సాగర్ రావు, మహిపాల్ రెడ్డి, మధుసూదన్ రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' పనులు:

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





**జగిత్యాల రూరల్, సెప్టెంబర్18 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' నిర్మాణ పనులు జగిత్యాల నియోజకవర్గంలోని తాటిపల్లి శివారులో 25 ఎకరాల విస్తీర్ణంలో శరవేగంగా జరుగుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.శుక్రవారం ఉన్నత స్థాయి అధికారులు వీణ గణపతి రెడ్డి, జజు లక్ష్మ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే నిర్మాణ స్థలాన్ని, రూపుదిద్దుకుంటున్న మ్యాప్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్యను అందించేలా 2,500 మంది విద్యార్థులకు, 300 మంది సిబ్బందికి ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు,ఎండి గణపతి రెడ్డి ఆలోచనకు అనుగుణంగా జి+3 అంతస్తుల్లో పాఠశాల బ్లాక్, వసతి గృహాలు, క్రీడా మైదానాలు నిర్మించనున్నారు. సైట్ ఇంజనీర్లతో మాట్లాడి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి పనులపై కొందరు సీనియర్ నాయకులు కావాలనే బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, మోరం అమ్మే అవసరం ఎవరికీ లేదని, అభివృద్ధికి అడ్డుపడవద్దని హితవు పలికారు.గతంలో 2008 ఇందిరమ్మ రాజ్యంలో అర్బన్ హౌసింగ్ కాలనీలో ఇండ్లు ఇస్తే, అప్పటి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లో ఒక్కరు కూడా విద్యుత్ కనెక్షన్ తీసుకోలేదని, వారి నిర్లక్ష్య వైఖరికి అదే నిదర్శనమని విమర్శించారు. నేడు అదే ప్రాంతంలో 1,500 కుటుంబాలు సంతోషంగా నివాసముంటున్నాయని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగా రెడ్డి, సర్పంచులు బొలిశెట్టి గంగా రెడ్డి, కట్ట రాజేందర్, నోముల శేఖర్ రెడ్డి, వీ=ా హకీం, ాజు శశి, జగిత్యాల అసెంబ్లీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కర్నె భూమరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముఖీద్, అబ్బూరి మల్లేశం గౌడ్, నలువల సురేష్,ాపీజ డైరెక్టర్ గడ్డం గంగా రెడ్డి, సదానందం, స్వామి రెడ్డి, తంగెళ్ల రమేష్, ఏనుగు మల్లా రెడ్డి శేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సారంగాపూర్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటశాలను పరిశీలించి మధ్యాహ్న భోజన నాణ్యత, పరిశుభ్రతను సమీక్షించారు.పాఠశాల ఆవరణను స్వచ్ఛంగా ఉంచాలని, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలపై శ్రద్ధ చూపాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సలీమ్, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**గొల్లపెల్లి సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి**

గొల్లపల్లి మండలం వెంగళా పూర్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి శంకుస్థాపన చేశారు. మహిళల సౌకర్యార్థం భవన నిర్మాణం 10 లక్షల తోటి చేపడుతున్నట్లు తెలిపారుమహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మహిళా సంఘ భవనం నిర్మాణం పూర్తయితే గ్రామంలోని మహిళలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం లో వివో నర్సవ్వ ఉప సర్పంచ్ ఇ గంగయ్య వార్డు సభ్యులు బి అంజవ్వ ఎం లక్ష్మి ఆర్ సురేష్ జి పోచారాజులు నాయకులు ఎం జెలందర్ రెడ్డి గడ్డం అనిల్ రెడ్డి ఏ అనంత రెడ్డి సిహెస్ రఘుపతిరెడ్డి ఎం రాజేందర్ రెడ్డి ఎం సెంకరయ్య సి హెస్ గంగయ్య ఎం శ్రీనివాస్ ఎం మధు కె మల్లేష్ కె ఇందయ్య బి దశరత్ పాల్గొన్నారు.

## 10 రోజుల్లో జాతీయ డిజిటల్ పశు సంపద మిషన్ డేటా పూర్తి చేయాలి:

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

జిల్లాలో జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ కింద పశువుల డేటా నమోదు, ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, మిగిలిన 22 శాతం ప్రక్రియను రాబోయే 10 రోజుల్లో వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు 78 శాతం డేటా క్యాప్చర్ పూర్తయిందని, ప్రతి పశువుకు 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో 'పశు ఆధార్' చెవి ట్యాగింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. పశువుల ఆరోగ్యం, వ్యాక్సినేషన్, సంతానోత్పత్తి, పాల ఉత్పత్తి, యాజమాన్య మార్పు, వ్యాధుల పర్యవేక్షణ వంటి పూర్తి వివరాలను 'పశుధన్ యాప్'లో నిక్కచ్చిగా నమోదు చేయాలని ఆదేశించారు. మండల, గ్రామ స్థాయి కమిటీలు సమన్వయంతో పనిచేసి ఏ ఒక్క పశువు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ప్రకాశ్, జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, డిపిఒ మదన్ మోహన్, డీఏవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## నాలుగో వార్డులో సమస్యలు.. పట్టించుకునే వారెవరు?

### - డ్రైనేజీలు, పారిశుద్ధ్య సమస్యలతో ప్రజల ఇబ్బందులు
### - హామీల అమలుపై ప్రశ్నలు.. స్పందించాల్సిన అధికారులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో మౌలిక వసతుల సమస్యలు కొనసాగుతున్నాయని మాజీ కౌన్సిలర్ ఎలగందుల స్వరూప శ్రీహరి తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.



**డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం**

నాలుగో వార్డులో పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు సక్రమంగా లేక మురుగునీరు నిలిచిపోతున్న పరిస్థితి ఉందని తెలిపారు. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద పెరుగుతోందని, వర్షాలు కురిసిన సమయంలో సమస్య మరింత తీవ్రంగా మారుతోందని పేర్కొన్నారు. మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నా తగిన చర్యలు కనిపించడం లేదని అన్నారు.

**పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ ఏది?**

వార్డులో పారిశుద్ధ్య నిర్వహణపైనా పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని స్వరూప శ్రీహరి తెలిపారు. చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్మికుల విధుల నిర్వహణ వంటి అంశాలపై అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు.

**హామీలు అమలయ్యాయా?**

ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కూడా సమీక్ష జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో, అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? అనే విషయాలను ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు. వార్డులోని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులపై ఉందన్నారు.

**సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది?**

డ్రైనేజీ, పారిశుద్ధ్యం, రహదారులు, ఇతర మౌలిక వసతుల సమస్యలు కొనసాగుతున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? సమస్యలు పరిష్కారం కాకపోవడానికి కారణం ఏమిటి? ప్రజల సమస్యలపై అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలిపారు.

**శాశ్వత పరిష్కారం చూపాలి**

నాలుగో వార్డులోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎలగందుల స్వరూప శ్రీహరి డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు వెంటనే వార్డులో పర్యటించి సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పీఆర్సీ ప్రకటించాలి.. 6 డీఏలు వెంటనే విడుదల చేయాలి: టీపీటీఎఫ్

### - సమస్యలు పరిష్కరించకుంటే మహాధర్నా

**మల్లాపూర్: సెప్టెంబరు 18 ప్రజాజ్యోతి**

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ నివేదికను ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం టీపీటీఎఫ్ మల్లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలను నాయకులు సందర్శించి క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 18న నిర్వహించతలపెట్టిన సమావేశాన్ని 21వ తేదీకి వాయిదా వేయడాన్ని తమ సంఘం తీవ్రంగా నిరసిస్తోందని తెలిపారు. వెంటనే పీఆర్సీని ప్రకటించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను, ఇతర పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని తప్పనిసరిగా నియమించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహిస్తామని ( ్ బ ౦ త ా ్ ని హెచ్చరించారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కొక్కుల రాంచంద్రం మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాలిట శాపంగా ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సీపీఎస్ రద్దు చేస్తూ తక్షణమే జీఓ విడుదల చేయాలన్నారు. పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలను



ఏకమొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యారంగానికి బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చింత వెంకట సత్యప్రకాశ్, మండల అధ్యక్షులు బందరకంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లావుడ్య రాజయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## - నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలి

## - అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**కోరుట్ల ,సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి**

కోరుట్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులు, వాటిపై నిర్వహిస్తున్న విచారణ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**- ప్రతి దశలోనూ పారదర్శకత ఉండాలి**

ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో, నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు, వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని, డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు, తేదాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

**- నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలి**



నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నోటీసుల జారీ, అందజేత, విచారణ, ఆధారాల సేకరణ, ఆన్‌లైన్ నమోదు వంటి ప్రతి దశను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.

**- అర్హత కలిగిన ఓటరు హక్కు కోల్పోకూడదు**

అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా



అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని బి. సత్యప్రసాద్ అన్నారు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యం. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం, నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమైన అంశాలు అని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, బీఎల్ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

## - వినాయక నవరాత్రుల్లో అప్రమత్తతే ప్రజల రక్షణకు శ్రీరామరక్ష

## - శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు-చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి

## - ఉత్సవ కమిటీలు పోలీసుల సూచనలు తప్పక పాటించాలి

## - కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారాయణ

**కోరుట్ల, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి**

విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు పూర్తి భద్రతా ప్రమాణాలతో కొనసాగాలని కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గణనాథుడి ఉత్సవాలు ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడంతో పాటు, పట్టణంలో శాంతి, సామరస్యం, క్రమశిక్షణకు ప్రతీకగా నిలవాలని ఆయన సూచించారు.

**- భక్తికి భద్రత తోడైతేనే ఉత్సవాలకు అసలైన అందం**

వినాయక నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాదాల నివారణ, జనసమ్మర్థం నియంత్రణ వంటి అంశాలను నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు.

**- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు**

ఉత్సవాల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగేలా వ్యవహరించవద్దని సీఐ కే. లక్ష్మీనారాయణ సూచించారు. ప్రధాన రహదారులు, కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాల ఏర్పాట్లు ఉండాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

**- అధిక శబ్దాలు వద్దు ఆధ్యాత్మిక వాతావరణమే ముద్దు**

వినాయక ఉత్సవాల్లో అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా, నిబంధనలకు అనుగుణంగా శబ్ద పరికరాలను వినియోగించాలని సీఐ సూచించారు. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలను నిర్వహించుకోవాలని తెలిపారు.

**- మహిళలు, చిన్నారుల భద్రత అందరి బాధ్యత**

మండపాల వద్ద మహిళలు, చిన్నారుల భద్రతకు నిర్వాహకులు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. జనసమ్మర్థం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**- నిమజ్జన వేడుకలుడ సమన్వయంతో సాగాలి**

వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసుల సూచనలకు అనుగుణంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ తెలిపారు. ఊరేగింపుల సమయంలో క్రమశిక్షణ పాటిస్తూ, పరస్పర సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరారు.

**- సామరస్యానికి ప్రతీకగా కోరుట్ల వినాయక ఉత్సవాలు**

వినాయక నవరాత్రులు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే పవిత్ర పండుగ అని సీఐ కే. లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కులమత భేదాలకు అతీతంగా సోదరభావంతో, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.




**- పోలీసుల సూచనలు పాటిద్దాం. గణనాథుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం!**

ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించగలమని సీఐ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులను సంప్రదించాలని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి కోరుట్ల వినాయక నవరాత్రులను ఆదర్శంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎస్ డి ఫ్ నిధులతో నాయి బ్రాహ్మణ కుల సంఘ భవన నిర్మాణానికి శ్రీకారం





**మేడిపల్లి,సెప్టెంబర్18: ప్రజా జ్యోతి**

మేడిపల్లి మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ కుల సంఘ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్ డి ఫ్ నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షలతో భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమం, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా భవనాన్ని నిర్మిస్తున్నట్లు నాయకులు తెలిపారు. కుల సంఘాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ కుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, రూ.5 లక్షల ఎస్ డి ఫ్ నిధులు మంజూరు చేసి భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ కుల సంఘాల అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు. భవన నిర్మాణానికి సహకరించిన మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.కుల సంఘాల అభివృద్ధి సమాజ అభివృద్ధికి బాట అనే లక్ష్యంతో ముందుకు సాగుతామని సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ జడ్పీటీసీ కుందారపు జలేందర్, సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షుడు బలగం రాజేష్, కాలేజ్ కమిటీ చైర్మన్ మార్గం నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ ఉర్మద్ల నర్సయ్య, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్, అధికార ప్రతినిధి మామిడి రాజశేఖర్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మర్రిపల్లి గంగాధర్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, గంగాధర్, లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్, మధుకర్, రాజేందర్, చందు, ఆర్మూర్ రాజేష్, మతిన్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భక్తిభావంతో.. కుంకుమ పూజ

- వినాయక మండపంలో ప్రత్యేక పూజలు..
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు,

**ఎండపల్లి, సెప్టెంబరు 18,ప్రజా జ్యోతి**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం వినాయక మండలంలోని గుల్లకోట గ్రామంలో మనవాడ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో మండపానికి చేరుకున్నారు. ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు వేద మంత్రోచ్ఛారణల మధ్య గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సామూహికంగా కుంకుమ పూజలో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు. భక్తులు భజనలు, మంగళహారతులతో స్వామివారిని కొలిచారు. దీంతో మండపం పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి.కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకులు కుంకుమ, తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా గణనాథుని అన్నదాన కార్యక్రమం

**జగిత్యాల రూరల్, సెప్టెంబర్18(ప్రజాజ్యోతి):**

జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లిలో శివసాయి యూత్ మరియు అంబేద్కర్ యువజన సంఘం (మాలా) సంయుక్త ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. భక్తులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, సమాజంలో ఐక్యత, సేవాభావాన్ని చాటేలా భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శివసాయి యూత్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, స్థానిక యువత, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# ఘనంగా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**మేడిపల్లి,సెప్టెంబర్18 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను మేడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మరింత సేవ చేయాలని కోరారు. భవిష్యత్‌లో ఆయన మరింత ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అక్రమ పట్టాను నిలిపివేయాలని పోరాటం

- సదరు వ్యక్తికి పట్టా ఎలా వచ్చింది
- పట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంటే యూట్యూబ్లో ఆరోపణలు
- యూట్యూబర్ పై చర్యలు తీసుకోవాలి
- పశుగ్రాస భూమిని కాపాడి గ్రామస్తులను ఆదుకోండి

**మల్లాపూర్: సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

మల్లాపూర్ మండల పరిధిలోని నడికూడ, రాఘవపేట గ్రామాల మధ్య పశుగ్రాస భూమి వివాదం మరింత ముదిరింది. పశువుల మేత కోసం కేటాయించిన భూమిని ఆక్రమణల నుంచి కాపాడాలని ఇరు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎస్సారెస్పీ ముంపు కింద నడికూడ గ్రామానికి రాఘవపేట శివారులో సుమారు 440 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఇందులో గుడ్డేనుగుల గుట్ట వద్ద ఉన్న 100 ఎకరాలను పశువుల మేత కోసం ఉమ్మడిగా వదిలేశారు. అయితే, నడికూడకు చెందిన చందా నర్సారెడ్డి అనే వ్యక్తి ఈ ఉమ్మడి భూమిలో కొంత భాగాన్ని అక్రమంగా చదును చేసి సాగు చేస్తున్నాడని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణకు గురైన పశుగ్రాస భూమిని వెంటనే పరిరక్షించాలని కోరుతూ ఇప్పటికే ఇరు గ్రామాల ప్రజలు పలుమార్లు ఆందోళనలు చేపట్టారు. మెట్పల్లి ఆర్డీవో, జగిత్యాల కలెక్టర్ను స్వయంగా కలిసి వినతిపత్రాలు సైతం అందజేశారు. అధికారులు తక్షణమే పాత రికార్డులు, నక్షల ఆధారంగా సర్వే నిర్వహించి పశుగ్రాస భూమి సరిహద్దులను స్పష్టంగా తేల్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అక్రమ సాగు చేస్తున్న చందా నర్సారెడ్డి.. గ్రామస్తులు, వీడీసీ సభ్యులు, ఉపసర్పంచ్పై యూట్యూబ్ వేదికగా చేసిన ఆరోపణలు ఉద్రిక్తతకు దారి తీశాయి. తమ వద్ద డబ్బులు డిమాండ్ చేశారంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. 'ఎవరు డబ్బులు అడిగారు? ఎవరు తీసుకున్నారు?' అనే విషయాలను ఆధారాలతో సహా నిరూపించాలని సవాల్ విసురుతున్నారు. కనీసం తమ వివరణ కూడా తీసుకోకుండా ఏకపక్షంగా,



తప్పుదోవ పట్టించేలా కథనాన్ని ప్రసారం చేసిన సదరు యూట్యూబర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తక్షణమే అక్రమ సాగును అడ్డుకుని, గ్రామ ఉమ్మడి భూమిని కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వినాయక మండపం వద్ద 'ఇరుముడి' సినిమా ప్రదర్శన



**మల్లాపూర్ , సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కొత్త దాంరాజ్పల్లి గ్రామంలో మిత్ర మండలి యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద శుక్రవారం 'ఇరుముడి' చిత్రాన్ని ప్రదర్శించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను యువత, గ్రామ స్తులు ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం సందర్భంగా మండపం వద్ద సందడి నెలకొంది.

## సూరంపేటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కొడిమ్యాల,సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి):**

మండలంలోని సూరంపేట గ్రామంలో సర్పంచ్ అక్కేనపల్లి గంగవ్వ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు, సూచనలు అందించారు. గ్రామస్థులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు..

